# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 24, మార్చి 2023 | 16 పేజీలు


## రంజాన్ దీక్షలు ప్రారంభం



దీక్షాదక్షతకు ప్రతీక రంజాన్ మాసం
మానవాళికి మార్గదర్శకం
దివ్య ఖురాన్ అవతరించిన మాసం

2లో...

# కడుపులో పెట్టుకొని కాపాడుకుంటాం



**కరీంనగర్ బ్యూరో/ రామడుగు ప్రభాతవార్త :** అకాల వర్షాలతో పంటలను నష్టపోయిన రైతాంగాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటామని ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు భరోసా ఇచ్చారు. కష్టానికి కలతచెందవద్దని రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం నిలుస్తుందని ధైర్యం చెప్పారు. కరీంనగర్ జిల్లాలోని వర్ష ప్రభావిత ప్రాంతాల్లో సిఎం కేసీఆర్ గురువారం పర్యటించారు.

- ప్రతి ఎకరాకు రూ. 10 వేల సాయం
- కౌలు రైతులనూ ఆదుకుంటాం
- వర్ష ప్రభావం ఇంకా పొంచే ఉంది
- రైతులు అప్రమత్తంగా ఉండాలి
- ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు



2లో..



16లో..

## నేరాల నియంత్రణ కోసం సిసి కెమెరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- శాంతి భద్రతల పరిక్షణ బాధ్యత పోలీసుపై ఉంది - రామగుండం సీపీ రెమా రాజేశ్వరి

## కార్పోరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

రూ.52.67 లక్షలతో మన ఊరు మన బడి అభివృద్ధి కార్యక్రమాలు
రూ.77 లక్షలతో గంగాదేవిపల్లి బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభించిన మంత్రి కొప్పుల ఈశ్వర్



16లో...

**గొల్లపల్లి,ప్రభాతవార్త :** మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా కార్పోరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.





# కడుపులో పెట్టుకొని కాపాడుకుంటాం

మొదటి పేజీ తరువాయి...

చొప్పదండి నియోజకవర్గంలోని రామడుగు మండలం, లక్ష్మీపూర్ గ్రామానికి చేరుకున్న సిఎం కెసిఆర్ మండలంలోని లక్ష్మీపూర్, రాంచంద్రాపూర్ గ్రామాల్లో దెబ్బతిన్న మొక్కజొన్న, మామిడితోటలు తదితర పంటలను మంత్రుల బృందంతో క్షుణ్ణంగా పరిశీలించి నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ప్రకటించారు. రైతులతో పాటు కౌలు రైతులను సైతం ఆదుకుంటామని సిఎం వారికి హామీ ఇచ్చారు. రైతులు ధైర్యంగా ఉండాలని, నష్టపోయిన ప్రతి ఎకరానికి 10 వేల రూపాయల చొప్పున చెల్లిస్తామని హామీ ఇచ్చారు. రైతులకు ఇచ్చే దాన్ని నష్ట పరిహారం అనరని, దానిని సహాయ పునరావాస చర్యల అంటారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు భరోసానిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని రైతంగాన్ని కడుపులో పెట్టుకుని చూసుకుంటున్నామని, ప్రపంచంలో ఎక్కడా రైతుబంధు లేదని, తెలంగాణలోని ప్రతి రైతుకు ఎకరానికి ప్రతి ఏడాదికి పదివేల రూపాయల పంట పెట్టుబడిన అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. దేశంలో ఇన్సూరెన్స్ కంపెనీలకు లాభం కలిగించే భీమాలే ఉన్నాయి తప్ప రైతులకు అండగా నిలిచే భీమాలు, కేంద్ర ప్రభుత్వ పాలసీలు లేవన్నారు. నష్టపోయిన ప్రతి ఎకరానికి పదివేల రూపాయల పరిహారం అందిస్తామని స్పష్టం చేశారు. రాబోయే రెండు మూడు రోజుల్లో కూడా వడగళ్ల వాన పడే అవకాశం ఉందని, రైతులు నారజు కావద్దని, రైతాంగం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రస్తుతం దేశం మొత్తంలో వరి ఎంత పండుతుందో రాష్ట్రంలో కూడా అంతే మొత్తంలో వరి పండుతుందన్నారు. పంట నష్టంపై తాము కేంద్రానికి నివేదిక పంపేది లేదని స్పష్టం చేశారు. కేంద్రానికి చెప్పినా దున్నపోతుకు చెప్పినా ఒక్కటేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుండి ప్రతి రైతులకు నష్టపరిహారం అందిస్తామని పేర్కొన్నారు. పరిహారం కోసం 228 కోట్ల రూపాయలను మంజూరు చేశామన్నారు. దేశంలో ఇన్సూరెన్స్ కంపెనీలకు లాభం కలిగించే భీమాలే ఉన్నాయి తప్ప రైతులకు అండగా నిలిచే భీమాలు, కేంద్ర ప్రభుత్వ పాలసీలు లేవన్నారు. భారతదేశంలో కొత్తగా వ్యవసాయ పాలసీ రావాలన్న సిఎం ఇప్పుడు దేశంలో ఒక డ్రామా నడుస్తోందన్నారు. ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వం మరీ దుర్మార్గంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. వాళ్లకు రాజకీయాలు తప్ప ప్రజలు, రైతులు అవసరం లేదన్నారు. అందుకే తాము



పంట నష్టంపై కేంద్రానికి నివేదిక పంపాలనుకోవడం లేదని, తమ రైతులను తామే వంద శాతం కాపాడుకుంటామని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మంత్రులు గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్యేలు సుంకె రవిశంకర్, రసమయి బాలకిషన్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్‌రావు, జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, పోలీస్ కమిషనర్ ఎల్. సుబ్బారాయుడు, వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

**- సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మకూడదు**

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష, జిల్లా ఎస్పీ భాస్కర్**

**జగిత్యాల బ్యూరో/ప్రభాతవార్త :** శాంతియుత వాతావరణంలో రంజాన్ పండుగ జరుపుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష పేర్కొన్నారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో గురువారం రంజాన్ పండుగను పురస్కరించుకొని పండుగ ఏర్పాట్లపై పోలీస్, మున్సిపల్, వివిధ శాఖల అధికారులు, ముస్లీం మత పెద్దలు, నాయకులతో కలెక్టర్, ఎస్పీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగను జరుపుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రంజాన్ మాసంలో చేయవలసిన ఏర్పాట్ల గురించి వివిధ శాఖల అధికారులకు ఇప్పటికే ఆదేశాల ఇవ్వడం జరిగిందని తెలిపారు. రంజాన్ మాసంలో ఉపవాస దీక్షల సమయంలో మసీదుల వద్ద పరిశుభ్రంగా ఉండేలా సానిటేషన్ పనులు చేయాలని త్రాగునీరు అందుబాటులో ఉంచాలని వీధి దీపాలు వెలిగేలా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. కరెంటు ఇబ్బందులు లేకుండా చూడాలని, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులను ఆదేశించారు. శాంతియుత వాతావరణంలో భక్తి శ్రద్దలతో రంజాన్ పండుగను జరుపుకోవాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మకూడదు అని తెలిపారు. ఏదైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పరస్పరం మతాలను గౌరవించుకుంటూ పండుగను నిర్వహించుకోవాలని, అన్ని కులాల మతాల పండుగ పర్వదినాలను శాంతియుతంగా ఆనందోత్సహాలతో జరుపుకోవాలని మత సామారస్యం గురించి ప్రతి ఒక్కరు పాటుపడాలని తెలిపారు. శాంతి భద్రతలు అదుపులో ఉంటేనే అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా మత సామరస్యానికి ప్రతీకంగా జిల్లా వుందని, జిల్లా పరిధిలో అన్ని మతాల కులాల వారు సోదర భావంతో మెలగడం మంచి సంప్రదాయమన్నారు. రంజాన్ పండుగ నేపథ్యంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని పటిష్టమైన ఏర్పాట్లు చేస్తామన్నారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మకూడదని అట్లాంటి వాటిపై వెంటనే పోలీసువారికి తెలుపాలని సూచించారు. పట్టణంలో గ్రామంలో ఏ చిన్న సంఘటన జరిగింది పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. మసీదుల వద్ద పటిష్టమైన చర్యలు చేపట్టడంతో పాటు నమాజ్ ఈట్టైంలో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు మాధురి, వినోద్‌కుమార్, డిఎస్పీలు ప్రకాష్, రవీంద్రరెడ్డి, వివిధ శాఖ అధికారులు, మున్సిపల్ శాఖ అధికారులు, పోలీస్ ఇన్స్పెక్టర్లు, ముస్లీ మత పెద్దలు పాల్గొన్నారు.



# రంజాన్ దీక్షలు ప్రారంభం

మొదటి పేజీ తరువాయి...

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త** ముస్లింలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఉపవాసాలు ఆచరించే రంజాన్ మాసం ఆర ంభమైంది. నెలవంక బుధవారం కనిపించడంతో గురువారం నుంచి ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు ప్రారంభించారు. ఖురాన్ నియమావళి ప్రకారం రంజాన్ నెల ప్రారంభం నుంచి ముగిసే వరకూ ప్రతి రోజు ముస్లింలు ఉపవాసదీక్ష పాటించాలి. ముస్లిం సోదరులకు పవిత్రమైనది ఈమాసం. దైనందిక జీవితాల్లో తెలిసో తెలియకో చేసిన పాపాలను కడిగేసుకోవడమే కాకుండా పుణ్యాలు మూటకట్టుకునే అవకాశాన్ని అల్లాహ రంజాన్ రూపంలో తమకిచ్చారని ముస్లింల నమ్మకం.

**ఉపవాస దీక్షవైశిష్టం...** ఉపవాసం నరకం నుంచి రక్షించే కవచం.. ఉపవాస దీక్ష వల్ల సహనగుణం పెరుగుతుంది.. మానవుని ఆరోగ్య పరిస్థితి మెరుగుపడుతుంది.. ఆహారం తినకుండా కడుపు ఎండకట్టడం వల్ల ఆకలి విలువ తెలుస్తుందని.. ముస్లిం మతపెద్దలు చెపుతున్నారు. రంజాన్ ఉపవాసాల సందర్భంగా ఇచ్చే సహారీ, ఇఫ్తార్ విందులు సమానత్వ భావనను, ఐక్యతను పెంచుతాయి. అలాగే ముస్లింలు తమ సంపాదనలో జకాత్ పేరిట దానం చేస్తారు. ఎవరు ఎంతమేర దానం చేయాలన్న అంశంపై స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నాయి. దీంతో పాటు ఫిత్రా పేరిట కొంత మొత్తాన్ని దానం ఇస్తారు. ఈసందర్భంగా మసీదుల్లో ఏతేకాఫ్ వ్రతాన్ని పాటిస్తారు. ప్రతిరోజూ ఐదు పూటలా చేసే నమాజుకు తోడుగా అదనంగా తరావీహ నమాజ్ చదవాలని ఇస్లాం నిర్ధేశిస్తోంది. ఇలా చేయడం వల్ల మానవుడు చేసిన పాపాలను అల్లా క్షమిస్తాడని భావిస్తారు. అందుకే దైనందిక జీవితంలో ఎవరెంత బిజీగా ఉన్నా తరావీహ నమాజును రాత్రి వేళల్లో చదువుతారు.

**70రెట్ల పుణ్యఫలం...** రంజాన్‌లో మనంచేసే ప్రతి పుణ్యకార్యక్రమానికి 70రెట్లు అధికంగా ప్రతిఫలం లభిస్తుందని మహ్మద్ ప్రవక్త చెప్పారట. మనం రూపాయి దానం చేస్తే రూ.70 దానం చేసినంత పుణ్యం లభిస్తుందట. అందుకే ఈనెలలో ప్రతి ముస్లిం తన స్థోమతకు అనుగుణంగా దానధర్మాలు చేస్తుంటారు.

**చెడు పనులకు దూరం...** ఉపవాసి సమస్త చెడుపనుల నుంచి దూరంగా ఉండాలి. కళ్లతో చెడు చూడకూడదు.. చెవులతో చెడు వినకూడదు.. నోటితో చెడు మాట్లాడకూడదు.. అబద్ధం ఇతరుల గురించి చాడీలు చెప్పకూడదు.. కాళ్లు చేతులను చెడు పనులకు ఉపయోగించకూడదు.. మనస్సులో చెడు ఆలోచనలు రానీయకూడదు.. వ్యాపారంలో మోసం చేయకూడదు.. ఎదుడివాడి హక్కులను గౌరవించాలి.. ఉపవాసం ఉండే వాళ్లు సీరియళ్లు, సినిమా పాటలు చూడటం చూస్తూ గడిపేయడం తప్పేనని ముస్లిం పెద్దలు చెపుతున్నారు.

**రంజాన్ నెలలో అల్లాహ్ ఇచ్చే వరాలు...** రంజాన్ నెలలో అల్లాహ స్వర్గం ద్వారాలను తెరచి ఉంచుతాడు, నరకాన్ని మూసివేస్తాడు. అంతేకాక షైతాన్‌ను (మనిషితో తప్పులు చేయించి దైవం నుంచి దూరం చేసేందుకు యత్నించే దుష్టశక్తి) సంకెళ్లలో బంధించి సముద్రంలో పడేస్తాడని ముస్లిం మత గ్రంథాలు చెపుతున్నాయి.

**రోజా ప్రయోజనాలు...** ఉవాసదీక్షను ఉర్దూలో రోజా అంటారు. రోజా ఉండే వ్యక్తి ప్రాతఃకాలం కంటే ముందే ఆహారం తీసుకుంటారు. ఈ బోజనాన్నే సహోరా అంటారు ఉపవాసం పాటించడం వల్ల ఆధ్యాత్మిక, సామాజిక, వైద్య పరమైన లాభాలున్నాయని నిపుణులు చెపుతున్నారు. ఉపవాసం వల్ల సహనం, ఓర్పు పెరుగుతాయని, ఆకలి, దప్పులు ఎదుర్కొనే శక్తి లభిస్తుందని, శాంతి సంతృప్తులు అలవాటు పడి మానసిక ఆందోళనలు దూరమవుతాయంటున్నారు. రోజా పాటించడం వల్ల ముస్లింల సముదాయంలో క్రమశిక్షణ, ఐకమత్యం పెంపొందుతాయని నిపుణులు చెపుతున్నారు. వీటి వల్ల సమాజంలో స్పర్థలు దూరమై శాంతి, స్నేహం విరబూసి సామాజికంగా మేలు జరుగుతుందంటున్నారు. అంతేకాక ఉపవాసం పాటించడం వల్ల జీర్ణకోశ వ్యవస్థ పనితీరు గణనీయంగా మెరుగుపడుతుందని వైద్యులు చెపుత ఉన్నారు. అజీర్తి సమస్యలు దూరమవుతాయంటునానరు. శరీరంలోని అనేక వ్యర్థ పదార్థాలు దూరమై పరిశుభ్రమవుతుందని వైద్యులంటున్నారు.

రంజాన్ ఉపవాసాలు వీరికి మినహాయింపు...

ముస్లింలు రంజాన్ నెలలో రోజాలు తప్పనిసరి అయినా కొందరికి దేవుడు మినహాయింపు నిచ్చాడు. చిన్నపిల్లలు, బాటసారులు, వ్యాధిగ్రస్తులు, వృద్ధాప్యం అదికమైనవారు. గర్భిణులు, బాలింతలు, మతి స్థిమితం లేనివారు. అరుద్ధావస్థ(రుతుస్రావం)లో ఉన్న స్త్రీలకు మినహాయింపు ఉంది.

**ఆకలి తీర్చినా ఉపవాసం ఉన్నట్లే..** ఇస్లాం నియమాల ప్రకారం 12సంవత్సరాలు దాటిన ప్రతివ్యక్తి ఉపవాసం చేయాల్సిందే. శరీరంలో సత్తువ ఉన్నంతవరకూ విధిగా 'రోజా' పాటించాలి. ఇందులో ఆడ, మగ అన్న తేడాలేదు. ఇదే విషయాల్ని ఖురాన్ చెబుతోంది. అయితే తీవ్ర అనారోగ్యం, శరీరంలో సత్తువలేక బాధపడేవారికి, ప్రస్తుతం కోల్పోయిన ఉపవాస అవకాశాల్ని మళ్లీ పూర్తిచేస్తామో..లేదో..? అన్న సందేహం ఉన్నవారికి రంజాన్ నెలలో వెసులుబాటు ఉందంటున్నారు. మత పెద్దలు.

**అదిఎలాగంటే...** ఇస్లాం సూత్రాల ప్రకారం వృద్ధులు, సత్తువ లేనివారు తాము ఉపవాసం చేయలేకపోతే...తోటివారి ఆకలిని తీర్చాలి. వారు ఎవరన్నది చూడకూడదు. నిరుపేద అయితే చాలు. అతనికి రోజు 1.75 కేజీల గోదుమలను గానీ, మార్కెట్లో అవి ఎంత విలువ చేస్తాయో అన్ని రూపాయలనుగానీ ఇవ్వాలి. ఈ విషయాల్ని ఎవరికీ చెప్పకూడదు. అంతేకాదు. తాము ఉపవాసంలో లేమన్న విషయం ఎదుటి వ్యక్తికి తెలియకూడదు. నిత్యం ప్రార్థనలు చేయాలి. దివ్య గ్రంథం పఠిస్తూ నమాజు చేయాలి. అక్కరలో ఉన్నవారికి, అభాగ్యులకు సేవ చేయడం కూడా దైవారాధనే.

**మానవత్వపు పరిమళం 'జకాత్'...** రంజాన్ మాసం మానవత్వాన్ని పరిమళింపజేస్తుంది. సాటి పేదలకు సహాయం చేయాలనే స్ఫూర్తిని కల్గిస్తుంది. ఈ నెలరోజుల్లో 'జకాత్' పేరిట విధిగా పేదలకు దాన ధర్మాలు చేస్తే తమ ఆస్తిపాస్తులకు రక్షణ ఉండటంతో పాటు పుణ్యం లభిస్తుందని అనాధిగా ముస్లింలు ఆచరిస్తున్న సంప్రదాయం. ఆర్థిక తారతమ్యాలు లేకుండా అందరూ సంతోషంగా రంజాన్ మాసాన్ని గడపాలనే ఈ సంప్రదాయమని ముస్లిం పెద్దలు అంటున్నారు. రంజాన్ పర్వదినాల్లో ప్రవక్త బోధించినట్లుగా ప్రతి ముస్లిం తన సంపాధనలో 2.5శాతాన్ని పేదలకు దానధర్మాలు చేస్తుంటారు. ధన, వస్తు రూపంలో దానం చేయడాన్ని 'జకాత్' గా వ్యవహరిస్తారు. ధాన్యం రూపంలో దానం చేయడాన్ని 'పిత్రా' గా వ్యవరిస్తారు. కులమతాలకు అతీతంగా అర్హుడైన ప్రతి వ్యక్తికి 'జకాత్' ఇస్తారు.

## మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు హౌస్ అరెస్ట్

ఎలిగేడు,ప్రభాతవార్త :



తెలంగాణలో గ్రూప్ ప్రశ్నపత్రాల లీకేజీలో పెద్దల హస్తముందని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపించాక సీట్ విచారణకు రావాలని నోటీసులు ఇవ్వడంతో కాంగ్రెస్ శ్రేణులు హైదరాబాద్‌కు తరలిరావాలని పిలుపు నివ్వడంతో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ను శివపల్లిలోని తన స్వగృహంలో జూలపల్లి ఎస్సై ఏ.వెంకటకృష్ణ హౌస్ ఆరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా చింతకుంట మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను అణిచివేయాలని చూస్తుందని విమర్శించారు.ప్రభుత్వం వైఫల్యాల వల్ల 30 లక్షల మంది నిరుద్యోగులు రోడ్డున పడ్డారని వారికి న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆందోళన చేస్తుంటే అరెస్టులు అక్రమ కేసులు పెట్టి భయపెట్టాలని చూస్తున్నారని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇలాంటి కేసులకు భయపడరని అన్నారు.తెలంగాణ యువత కోసం నిరుద్యోగుల కోసం కాంగ్రెస్ పార్టీ ముందుండి పోరాడుతున్న అన్నారు. వీరి వెంట మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, శివపల్లి, సుల్తాన్ పూర్, లాలపల్లి సర్పంచులు శ్వేతా సంతోషరావు, కె.వెంకటేశ్వర రావు, సింగిరెడ్డి, ఎల్లవ్వా, ఎంపీటీసీ మేకల శ్రీనివాస్, మాజీ సర్పంచి కొండ తిరుపతిగౌడ్,తానుపర్తి వెంకటేశ్వరరావు తదితరలు ఉన్నారు.

## జ్ఞాన సరస్వతి ఆలయంలో శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థుల పూజలు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో పట్టణంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఇంగ్లీష్‌మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ మేరకు పాఠశాల యాజమాన్యం పదోతరగతివిద్యార్థులకు వేద పండితుల సమక్షంలో ఆశీర్వాద దినోత్సవాన్ని జ్ఞాన సరస్వతి మాత సన్నిధానంలో ఏర్పాటు చేయగా వేద పండితులు మంత్రోచ్చరణ మద్య విద్యార్థులు విద్యారంగంలో రాణించి తల్లిదండ్రుల గురువుల కీర్తిని నిలపాలని ఆశీర్వదించారు. ఏకాగ్రతతో విద్యను సాధించాలని సూచించారు. జ్ఞాన సరస్వతి మాత అనుగ్రహం ఉంటే ప్రతి ఒక్కరూ విద్యారంగంలో రాణించడంతోపాటు ఉన్నత శిఖరాలను చేరుకుంటారని తెలిపారు. అనంతరం విద్యార్థుల పరీక్ష సామాగ్రిని పూజచేసి విద్యార్థులకు అందజేశారు. ఆలయ అర్చకులు సింహచలం జగన్ మోహన్ స్వామి, శ్రీ బాష్యం నవ్యకుమార్‌లు, పాఠశాల కరస్పాండెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,ప్రిన్సిపాల్ భూమయ్య, పాఠశాల ఇంచార్జీ మేడిశంబయ్య గౌడ్, పాఠశాల సిబ్బంది తదితరులను సన్మానించి దీవించారు.




## అక్రమ ఇసుక రవాణకు అడ్డుకట్ట వేసేది ఎవరు ?

### యథేచ్చగా నెంబర్లు లేని ట్రాక్టర్లలో ఇసుక తరలింపు

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలంలో కనీస నిబంధనలు పాటించకుండా, ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండానే యథేచ్చగా ఇసుక అక్రమ రవాణ చేస్తున్నారు ఇసుకాసురులు. ఉదయం ఏడు కాకముందే నెంబర్లు లేని ట్రాక్టర్లలో ఇసుక లోడ్‌తో అతి వేగంతో రోడ్డుపై పరుగులు పెడుతున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. అంత ఉదయ కాలం ఇసుక రవాణాకు అనుమతులు ఎవరు ఇస్తున్నారని ? అంత మితి మీరిన వేగంతో వెళ్ళే క్రమంలో ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరు అని ? కనీస నిబంధనలు పాటించడంలో నిర్లక్ష్యం ఎందుకు వహిస్తున్నారు అంటు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మండలంలో చాలా చోట్లలో అక్రమంగా ఇసుక డంపులు చేసి దర్జాగా బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తు వ్యాపారం చేసుకుంటున్నారని, సామాన్యుల గృహ నిర్మాణాలకు మాత్రం ఇసుక అందకుండా పోతుందని అంటున్నారు. నిబంధనల మేరకే ఇసుక లభ్యం అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుక తరలించే వాహనాలను పట్టుకొని చట్టపర చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## రైతులకు భరోసా కల్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం: ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

చొప్పదండి ప్రభాతవార్త:

ఆహర్నిశలు శ్రమించే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రైతు బీమా, రైతుబందు పథకాలతో భరోసా కల్పిస్తుందని చొప్పదండి శాసన సభ్యులు సుంకే రవిశంకర్ టిఎస్‌సిఎబి అద్యక్షులు కొండూరి రవీందర్‌రావు అన్నారు. ఈ మేరకు పట్టణంలోని ప్రాథమిక సహాకార సంఘంలో 72వ సర్వసభ్య సమావేశాన్ని సింగిల్ విండో చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి అద్యక్షతన నిర్వహించగా వారు పాల్గోని మాట్లాడారు. ఈ సందర్భంగా గోదామును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐసిఎం డైరెక్టర్ శ్యామ్‌కుమార్, కెసిటిసి లెక్చరర్ వెంకటేశ్వర్లు, నాబార్డు డిడిఎం అనంత్, ఎంపిపి చిలుక రవీందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్, కెడిసిసిబి ఉపాధ్యాక్షులు పింగిలి రమేష్, సంఘం ఉపాధ్యాక్షులు ముద్దం మహేష్‌గౌడ్, డైరెక్టర్లు గుర్రం ఆనందరెడ్డి, బండారి కొమురయ్య, రెవెల్లి బాలయ్య, కోస్న తిరుపతిరెడ్డి, కల్లెం లక్ష్మారెడ్డి, నాంపెల్లి



మల్లయ్య, లంబు రాజిరెడ్డి, మంగళారపుమల్లారెడ్డి, గుర్రం సునంద, దుర్గం పద్మ, సత్తు నర్సయ్య, సింగిల్ విండో ముఖ్యకార్యనిర్వహణాధికారి కల్లెం తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

## బిజేపి కార్యకర్తలను అరెస్టు చేయడం ఖండిస్తున్నాం

చొప్పదండి ప్రభాతవార్త:



బిజేపి కార్యకర్తలను చీటికి మాటికి అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని మావురం సుదర్శన్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి పంట పొలాలను సందర్శిస్తున్నారంటే అది మా భారతీయ జనతాపార్టీ ఘనత మా రాష్ట్ర పార్టీ అద్యక్షులు బండి సంజయ్ పోరాటం వల్లనే సిఎం కెసిఆర్ ఫామ్ హౌస్ విడిచి పంట పొలాలను సందర్శించడానికి బయలుదేరారనిఅన్నారు. వడగళ్ల వానతో నష్టపోయిన రైతులకు తక్షణమే ఎకరాన ముప్పై వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ప్రతి మండలంలో, ప్రతి గ్రామంలో మా భారతీయ జనతాపార్టీ కార్యకర్తలు రైతులను కలుస్తూ వ ఆరికి దైర్య చెప్పుతూ వెన్నంటే ఉంటున్నారని అన్నారు. అలాంటి మమ్ములను అరెస్టు చేయడం ఎందుకోసం రైతులకు లాభం జరుగుతుందంటే సంతోషించేది భారత జనతాపార్టీ కార్యకర్తలేనని అన్నారు. ఇప్పటికైనా ప్రజలు మీ పగటి వేషాలను అర్థం చేసుకుంటారని అన్నారు. రాబోయే కాలంలో టిఆర్ఎస్ పార్టీని బొందపెట్టడం ఖాయమని అన్నారు. అరెస్టయిన వారిలో జిల్లా నరపధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, పట్టణ అద్యక్షులు ప్రశాంత్, రాజన్నల రాజు, శివ, తిరుమలపూర్ ఎంపిటిసి రవి, పురెళ్ల శ్రీకాంత్, కొలపురి రమేష్, ఎడవెల్లి రాము, ఎడవెల్లి లక్ష్మణ్, నరేష్, శివ, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణి

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయానికి దర్శనానికి వచ్చిన విద్యార్థులకు చొప్పదండి పట్టణానికి చెందిన దంపతులు నోట్ పుస్తకాలను పంపిణి చేసారు. ఈ మేరకు గుర్రం భాగ్యలక్ష్మి భూంరెడ్డి, గుర్రం కవిత చంద్రశేఖర్ రెడ్డి, గుర్రం శ్వేత రాజేందర్ రెడ్డి దంపతులు సుమారు 50 మంది విద్యార్థులకు నోట్‌పుస్తకాలను పంపిణి చేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ ప్రణాళిక బద్దంగా విద్యార్థులు చదువుకుని జీవితంలో స్థిరపడాలని కోరారు. విద్యార్థి దశ జీవితంలో ఎదగడానికి కీలకమైనదని అన్నారు. ప్రతివిద్యార్థి భక్తి భావంతో ఉండి, శ్రద్దతో చదువుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, శ్రీబాష్యం నవ్యకుమార్‌లు విద్యార్థులకు ఆశీర్వచనాలు అందజేశారు.

## ఆవార్డు గ్రహీత చత్రపతికి ఘన సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త:

రచయిత కవి తెలుగు పండిత సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులు తాళ్లపల్లి చత్రపతి శ్రీనివాస్ రచించిన విశ్వతేజం పుస్తకానికి జాతీయ స్థాయి ఉగాది పురస్కారం లభించడంతో పట్టణంలోని జ్ఞాన సరస్వతిఆలయంలో ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ మేరకు పూసాల భూమేష్, వీణాధరి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్, ఉద్యోగుల సంఘ నాయకులు పంగ నాగేష్, పలువురు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందించారు. మరిన్ని రచనలు సమాజానికి అందించి సమాజ చైతన్యానికి కృషి చేయాలనిపలువురు కోరారు.ఈ సందర్బంగా ఆలయ అర్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, శ్రీబాష్యం నవ్యకుమార్‌లు ఆయనకు ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన సరస్వతి సేవాదల్ సభ్యులు, పలువురు భక్తులు పాల్గోన్నారు.



## విద్యార్థులు ఆత్మస్థైర్యం కోసం పెంపొందించబడుతుంది

### - వివేకానంద విద్యాసంస్థల అదినేత లక్ష్మారెడ్డి

గంగాధర ప్రభాతవార్త: కరాటే నేర్చుకోవడం ద్వారా బాలికలకు బాలురకు ఆత్మస్థైర్యం పెంపొందించడమే క్రమశిక్షణ అలవడుతుందని అన్నారు. గంగాధర మండలంలోని వివేకానంద విద్యాలయంలో కరాటే గ్రాండ్ టెస్టు ఉత్సవాలు గురువారం నిర్వహించారు. కరాటేమాస్టర్ శిహన్, వాసంత్‌కుమార్ హజరై 130 మంది విద్యార్థులకు బెల్టులు ప్రధానం చేశారు. విద్యార్థులకు శారీరకంగా మానసికంగా ఉత్సహం నింపుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. అనంతరెడ్డి, పి. ఉషారాణి, అద్యాపకులు, విద్యార్థులు పాల్గోన్నారు.

# ఘనంగా సురభి నవీన్ జన్మదిన వేడుకలు



కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణానికి చెందిన కోరుట్ల నియోజకవర్గ బీజేపీ ముఖ్య నాయకులు సురభి నవీన్ జన్మదిన వేడుకలను స్థానిక తన స్వగృహంలో నిర్వహించారు. ముందుగా బర్త్ డే కేక్‌కట్ చేయగా తన తండ్రి, బీజేపీ రాష్ట్ర నాయకులు సురభి భూంరావు స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్లు ఆనందాలతో, సుఖ సంతోషాలతో సంతోషంగా జీవించాలని, ఇలాంటి జన్మదిన వేడుకలను జరుపుకోవాలని దీవెనలు అందజేశారు. అనంతరం పెద్ద సంఖ్యలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో పాల్గొన్న వారికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం పలువురు వికలాంగలుకు వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శీలం వేణుగోపాల్, సుదవేని మహేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శులు పోతుగంటి శ్రీనివాస్, మొలుమూరి రాజమురళి, కౌన్సిలర్లు, మాడవేని నరేష్, పెండెం గణేష్, సునీతారాజశేఖర్, సర్పంచ్ తుక్కారాం, మండలాధ్యక్షులు బొడ్ల రమేష్, పంచరి విజయ్, ముద ం సత్యనారాయణ, బీజేపీ నాయకులు మాసం ప్రసాద్, పీసరి నర్సయ్య, తిరుమలవాసు, శ్రీనివాస్‌రావు, వెంకటేష్, నవీన్, రమేష్, సాయిచంద్, రాజేందర్, బీజేపీ, బీజేవైయం కార్యకర్తలు పాల్గొన్నారు.

### దుర్గామాతాలయంలో ప్రత్యేక పూజలు



కోరుట్ల నియోజకవర్గ ముఖ్యనాయకులు సురభి నవీన్‌కుమార్ జన్మదిన వేడుకలను బీజేపీ, బీజేవైయం కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక కల్లూర్‌రోడ్‌లోని దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిండునూరేళ్లు జీవించాలనికోరుతూ పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుదవేని మహేష్, మాడవేని నరేష్, బింగి వెంకటేష్, నవీన్, సాయిచంద్, మహేష్, సురేష్, రాజు, కీర్తి, సాగర్, రాజశేఖర్, సంతోష్, నవీన్, ప్రశాంత్, మణి, అమ్ము, నరేష్, ప్రభాష్, రుషి, రమణ, ఈశ్వర్, సురేష్, నరేష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే పరిపూర్ణ ఆరోగ్యం

కోరుట్ల, ప్రభాతవార్త



పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ప్రతి వ్యక్తి పరిపూర్ణ ఆరోగ్యవంతు డౌతాడని ఐసీడీఎస్ సూపర్ వైజర్ కాసుల హేమలత, ప్రేమలతలు అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషక అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోషకాహారాలకు చిరుధాన్యాల ఉపయోగం, ప్రయోజనంపై పిల్లలకు అవగాహన కల్పించి, వ్యాసరచన పోటీలు, స్థానిక 20వ వార్డులో పోషకాహారంపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు 0నుండి 15సంవత్సరాల ఆడపిల్లలు తీసుకోవాల్సిన పోషక పదార్థాలు, ఆహార పదార్థాలపై అవగాహన కల్పించారు. అప్పుడే పుట్టిన పిల్లలకు ముర్రుపాలను తాగించడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గందం గంగాధర్, పాఠశాల ఉపాధ్యాయులు మీరాబాయి, అంగన్‌వాడీలు తిరుమల హిమగిరి, అన్నం లక్ష్మి, రాజమణి, పోతుగంటి పద్మ, బి.ప్రేమలత, సిహెచ్. అరుణ, సిహెచ్.పుష్పలత, కె.ప్రసన్నలక్ష్మి, సునీత, సరిత తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ బాలుర పాఠశాల, కళాశాల సందర్శన

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణ శివారులోని కోనరావుపేట్ రోడ్‌లో గల కోరుట్ల మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల, కళాశాలలను మైనార్టీ శాఖ చైర్మెన్ మహమ్మద్ ఇంతియాజ్ గురువారం సందర్శించారు. పాఠశాల, కళాశాలలో గల సౌకర్యాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న విద్యా అవకాశాలను మైనార్టీ పిల్లలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసే, వారికే అందిస్తున్న పౌష్టికాహార వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల, కళాశాల బోధన, బోధనేత సిబ్బందిని పిల్లల భవిష్యత్తు కొరకు కష్టపడాలన్నారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వినోద్‌కుమార్, సిరిసిల్లా జిల్లా ఆర్‌ఎల్‌సీ డాక్టర్ సయ్యద్ హమీద్, విజిలెన్ అధికారులు షౌకత్ అలీ, అక్రమ్, ప్రిన్సిపాల్ మహమ్మద్ షాహెద్ అలీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి సింగ్ అడుగుజాడల్లో నడుద్దాం

### ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు రామగల్ల సురేష్

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



భగత్‌సింగ్ 92వ వర్ధంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ,సిఐటియూ కాల్వశ్రీరాంపూర్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం అంబేద్కర్ విగ్రహం వద్ద భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనమైన నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి విద్యార్థి,యువత లోకానికి ఆదర్శం, భగత్‌సింగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి దొడ్ల రాజబాబు,ఉపాధ్యక్షుడు చల్ల రాజయ్య, సిఐటియు మండల నాయకులు భూషణవేన రవి,మెట్టు లక్ష్మణ్,చెప్యాలా మహేష్,అంబాల లక్ష్మణ్, తుండ్ల రామస్వామి, రాములు లత, లక్ష్మినర్సు, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన మిషన్ స్మైల్ సంస్థ అధ్యక్షుడు విద్యాసాగర్

ఎలిగేడు,ప్రభాతవార్త :

దేశభక్తులు భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మిషన్ స్మైల్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో మిషన్ పైల్ తెలంగాణ ఆర్గనైజర్ గంగిపల్లి విద్యాసాగర్ 23వ సారి స్వాచ్ఛందంగా రక్తదానం చేశాడు. ఈ సందర్భంగా గంగిపల్లి మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేషెంట్లకు రక్తదానం చేయడం ఆనందంగా ఉందన్నారు. మిషన్ స్మైల్ ఆర్గనైజేషన్ ద్వారా ఎంతో మందికి రక్తదానం చేసిన విద్యాసాగర్‌ను కరీంనగర్ ఒకటో డివిజన్ కార్పొరేటర్ కోలగానీ శ్రీనివాస్,నేషనల్ యూత్ ప్రాజెక్ట్ స్టేట్ కోఆర్డినేటర్ యాదవ రాజులు అభినందించారు.



# కోరుట్ల వార్త

# కాంగ్రెస్ పార్టీ పట్టణ యూత్ ఉపాధ్యక్షునిగా బారీ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



కోరుట్ల నియోజకవర్గంలోని కోరుట్ల పట్టణ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా మహమ్మద్ బారీ నియమిస్తూ నియామక ఉత్తర్వులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు రిజ్వాన్‌పాషాలు నియామక పత్రం అందజేశారు. పట్టభద్రుల ఎమెల్సీ జీవన్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావుల సూచనలతో ఈ నియామకం చేపట్టారు. నూతనంగా ఎన్నికైన బారీ మాట్లాడుతూ పార్టీ ఉన్నతి కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండలాధ్యక్షులు తిరుమల గంగాధర్, కొంతం రాజం, నాయకులు మ్యాకల నర్సయ్య, వెంకట్, షాదిక్, నసీర్, ప్రశాంత్, అజయ్, అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ(ఎం) జన చైతన్య యాత్ర వాల్‌పోస్టర్ విడుదల

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త




పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో జన చైతన్య వాల్‌పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కన్వీనర్ జి.తిరుపతినాయక్ మాట్లాడుతూ బీజేపీ మతోన్మాద కార్పోరేట్ విధానాలను వ్యతిరేకించాలని, సంక్షేమం మత సామరస్య, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం పోరాడుదామన్నారు. మార్చి 23నుండి 29వ వరకు సీపీఎం పార్టీ అఖిల భారత కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో జన చైతన్య యాత్రలు జరుగుతున్నాయన్నారు. ఈ యాత్రలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంఏ.చౌదరి, గుమ్మడి రమేష్, వంశీ, ముస్తాఫ్ తదతరులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ ఆశయ సాధనకై కృషి చేద్దాం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



ఈ దేశం నుండి బ్రిటిష్ వాళ్లను పారదోలిన యువ విప్లవ కిశోర్, సర్దార్ భగత్ సింగ్ ఆశయసాధనకై కృషి చేద్దామని ఏఐవెఫ్ మాజీ రాష్ట్ర కమిటీ నాయకుడు సుతారి రాములు అన్నారు. అఖిల భారత విద్యార్థి యువజన సమాఖ్య, ఏఐఎస్ఎఫ్ అండ్ ఏఐవైఎఫల ఆధ్వర్యంలో సర్దార్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ 92వ వర్ధంతి వేడుకలను స్థానిక సి.ప్రభాకర్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ముందుగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంశీకృష్ణ, సమీర్, మహేష్, గంగాధర్, ఎన్నం రాధ, గంగాధర్, చాంద్ తదితరులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# టియుడబ్ల్యూ జెఐజెయూ ఆధ్వర్యంలో నల్ల రిబ్బన్ ధరించి నిరసన



మెట్‌పల్లి - ప్రభాతవార్త :
రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా జర్నలిస్టులపై దాడులు చేస్తూ కేసులు నమోదు చేస్తూ జైలు పాలు చేయడం దురదృష్టకర పరిణామమని జర్నలిస్టుల భద్రత కోసం ప్రభుత్వాలు కమీషన్ ఏర్పాటు చేయాలని మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆగ సురేష్, ప్రధాన కార్యదర్శి బూరం సంజీవ్‌లు డిమాండ్ చేశారు. ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ పిలుపు మేరకు టియుడబ్ల్యూజె ఐజెయు జగిత్యాల జిల్లా శాఖ ఆదేశాలతో భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల వర్ధంతి సందర్భంగా మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సేవ్ జర్నలిస్ట్ కార్యక్రమం చేపట్టి ఆర్డీఒ కార్యాలయం ముందు నల్ల రిబ్బన్ ధరించి నిరసన తెలిపి అనంతరం ఆర్డీఒ కార్యాలయంలో అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకులు జర్నలిస్టులను చిన్న చూపు చూస్తున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పత్రికా, మీడియా స్వేచ్ఛను హరిస్తున్నారని నిజాలను నిర్భయంగా రాస్తే దాడులు చేస్తూ కేసులు నమోదు చేస్తున్నారాని తెలిపారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి జర్నలిస్ట్, ప్రజలపై ఉందన్నారు. జర్నలిస్ట్‌లకు వేతనాలు లేవని, కొందరికి వేతనాలు వచ్చిన చాలీచాలని జీతాలతో ఉద్యోగ భద్రత లేకుండా జీవిస్తున్నారాని, జర్నలిస్టులకు ఉద్యోగ భద్రత కల్పించాలని లేదా వేతన చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. మంచి సమాజ నిర్మాణం కోసం కృషి చేస్తున్న పత్రికా, మీడియాకు స్వేచ్ఛ ఉండాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టుల హక్కులను హరించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కమీషన్ ఏర్పాటు చేసి జర్నలిస్టుల రక్షణ చట్టం తీసుకరావాలని కోరారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షుడు మాసుల ప్రవీణ్, మహ్మద్ అజీమ్, గౌరవాధ్యక్షుడు, ఐజెయు జిల్లా సంయుక్త కార్యదర్శి దాసం కిషన్, కోశాధికారి అలాల రాజేష్, సంయుక్త కార్యదర్శులు జంగం విజయ్, తరి రాజశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరి ఒంకారి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు ఎస్.కె.రఫీ, సాజిద్, సోయల్ హుస్సేన్, ఎండి అజీమోద్దీన్, మోసిన్, శ్రీనివాస్, ఫిరోజ్‌ఖాన్, దికొండ మురళి, మహేందర్, ముత్యాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### - జడ్పీచైర్మన్ పుట్ట మధు

మంథని - ప్రభాతవార్త



రాష్ట్రంలోని అన్నివర్గాల సంక్షేమమే ముఖ్యమంత్రి కెసిఆర్ ధ్యేయమని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. గురువారం పట్టణంలోని రాజగృహాలో ఐకెపి ఉద్యోగులకు జివో 11ద్వార పేస్కేల్‌ను అమలు చేయటం పట్ల వారు ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ పుట్ట మధు మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తరువాత అన్ని వర్గాల ప్రజలకు అనేకవిధాలుగా మేలు జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు గౌరవంగా జీవించాలనే సంకల్పంతో వారి సంక్షేమం కోసం అనేక జీవోలను అమలు చేశారన్నారు. అనేక ఏండ్లుగా గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల ఆర్థికాభివృద్ధికి సహకారం అందించే ఐకెపి ఉద్యోగులకు పేస్కేల్ అమలు చేయటం ముఖ్యమంత్రి కెసిఆర్ గొప్పతనం అన్నారు. ఈ సందర్భంగా ఐకెపి ఉద్యోగులు జడ్పీ చైర్మన్‌తో పాటు జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, ఎంపిపి కొండ శంకర్, ఎపిఎం పద్మలను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిబ్బంది, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి నిరుపేదల గడపకందిన కంటి వెలుగు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



మండలంలోని ఎర్దండి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం గురువారంతో పూర్తయింది. ఈ మేరకు సర్పంచ్ కల్లెడ లక్షణ మాట్లాడుతూ 10రోజులుగా సాగుతున్న కార్యక్రమంలో 18సం.లు నిండిన వాళ్ళు మొత్తం 1697 ఉండగా 1628 మంది హాజరై వైద్య పరీక్షల్లో పాల్గొన్నారు. కాగా దగ్గరి చూపులోపం వారు 353, దూరపు చూపు లోపం వారు 453 ఉన్నారని సంబంధితా వారికి అద్దాలను డాక్టర్లు అందజేశారని తెలిపారు. ఈ అద్భుతమైన పథకాన్ని పేదలకు అందించినందుకు గ్రామస్తుల తరుపున ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బట్టు శేఖర్, ఎంపిటిసి బాశెట్టి రాధ గణేష్, పంచాయితీ సెక్రటరి పూదరి మనోజ్, కంటి వెలుగు మెడికల్ ఆఫీసర్ బి.రాజేందర్, హెల్త్ ఎడిక్వేటర్ టి.వెంకటేశ్వర్లు, అప్తోమెట్రిషన్ అభిషేక్, రూపేష్, ఎఎన్ఎం విజయలక్ష్మి, కారోబార్ రత్నం, ఆశా వర్కర్లు, వివిఎలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, విఆర్ఎలు పాల్గొన్నారు.

## విశ్వబ్రహ్మణ సంఘం అధ్యక్షుడిగా ఇల్లెందుల రాజు

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :
మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో విశ్వబ్రహ్మణ సంఘం ఎన్నికలు నిర్వహించగా సంఘ నూతన అధ్యక్షుడిగా ఇల్లెందుల రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా ఉపాధ్యక్షుడిగా పుసాల విష్ణు, కోశాధికారిగా వంగాల రామస్వామి, కార్యదర్శిగా పుసాల శ్రీనులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలువురు సంఘ సభ్యులు నూతన అధ్యక్షుడు ఇల్లెందుల రాజుకి శుభాకాంక్షలు తెలిపారు.

## క్యాన్సర్ బాధితుడికి బిజెపి యువ నాయకుడి ఆర్థిక సాయం అందజేత

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :
మండలంలోని జగ్గాసాగర్ గ్రామానికి చెందిన వెనుగంటి నర్సయ్య కుమారుడు వేనుగంటి నిహాల్ లింపోమా క్యాన్సర్ అనే కొత్త రకం వ్యాధితో హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాడు. ఇట్టి విషయం తెలుసుకున్న బిజెపి మండలాధ్యక్షుడు కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి, బిజెపి యువ నాయకుడు సురభి నవీన్‌కుమార్ దృష్టికి తీసుకెళ్ళగా...స్పందించిన సురభి నవీన్‌కుమార్ రూ.10వేలను ఆర్థిక సాయంగా గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మారు జనార్ధన్‌రెడ్డి, దువ్వ శ్రీనివాస్, బోగ గంగాధర్, డబ్బా రమేష్, బద్ద లింగం, రాజశేఖర్, మల్లేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి యువ నాయకుడు నవీన్‌కుమార్ జన్మదిన వేడుకలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :
బిజెపి కోరుట్ల నియోజకవర్గ యువ నాయకుడు సురభి నవీన్‌కుమార్ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని సుభాష్‌యూత్ ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్, పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొనికెల నవీన్, జిల్లా నాయకులు బొడ్ల గౌతమ్, పట్టణాధ్యక్షుడు ఆర్మూర్ రంజిత్, నాయకులు రమష్‌యాదవ్, అనిల్‌రెడ్డి, కలికోట శ్రీకాంత్, తిరుమల్, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



ఇటీవల కురిసిన అకాల వర్షాలకు వరి మొక్కజొన్న పసుపు మామిడి ఆయా పంటలు దెబ్బతిన్న రైతులకు ఎకరాకు 10,000 వేలు నష్టపరిహారం అందించనున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక ప్రకటనలో తెలిపారు. గురవుఆరం మండల కేంద్రంలోని మండల కార్యాలయం ఆవరణలో మండల అధ్యక్షుడు నూనెటి సంపత్‌యాదవ్,జడ్పీటిసి వంగల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అన్ని వేళలా వెన్నటువంటి రైతులకు ఎంతో మేలు చేస్తుంది అన్నారు. ఈ సందర్భంగా వారు సీఎం కేసీఆర్‌కు మండల వ్యవసాయదారుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జూకంటి శిరీష అనిల్, సర్పంచులు బండ రవీందర్‌రెడ్డి,బుర్ర మంగ సదయ్య,చిరంజీవి, నాయకులు జిన్నా రామచందర్‌రెడ్డి,సదానందం,తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమంపై అవగాహన

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :
మండలంలోని ఆత్మనగర్ గ్రామంలో గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగాపోషణ పౌష్ఠికాహారం, చేతుల పరిశుభ్రతపై సూపర్‌వైజర్ హైమదీ బేగం అవగాహన కల్పించారు. పౌష్ఠికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జరుపుల శ్రీనివాస్, ఎంపిటిసి రజిత, అంగన్‌వాడీ టీచర్లు సుజాత, నాగమణి, వార్డు సభ్యులు, పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఎంపికపై సమీక్షా సమావేశం

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో తహసీల్దార్ అనుపమరావు గురువారం సర్పంచులు,ఎంపీటీసీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ అనుపమ రావు మాట్లాడుతూ మండల కేంద్రంలోని పాండవుల గుట్టపై 240 డబుల్‌బెడ్ రూములు పూర్తయినాయి అన్నారు. ఈ డబుల్ బెడ్ రూమ్‌లకు మండలంలోని 24 గ్రామపంచాయతీల నుంచి 1654 దరఖాస్తులు వచ్చాయి అన్నారు. దరఖాస్తుదారుల వివరాలపై రెవిన్యూ సిబ్బందితో సర్వే చేయించడంతో పాటు సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా 160 మంది లబ్ధిదారులకు ఎంపిక చేయడం జరిగింది అన్నారు. గతంలో ఇందిరమ్మ ఇల్లువచ్చిన వారు కానీ,దళిత బంధు స్కీం లబ్ది పొందిన వారు,వారికి ఇల్లు లేకున్నా సొంత భూమి ఉన్న,సొంత వ్యవసాయ భూములు ఉన్నాగాని,ప్రభుత్వం ద్వారా స్కీములతో లబ్ధి పొందిన వారిని తొలగించడం జరిగింది అన్నారు. దీంతో ఏమీ లేని నిరుపేదలైన వారిని మండలంలోని ఆయా గ్రామాల నుంచి 160 మంది ఎంపిక చేయడం జరిగింది అన్నారు. గతంలో కాల్వశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన 50 మందిని డబుల్ బెడ్ రూమ్‌లకు ఎంపిక చేయగా వారిలో 12 మందిని అనర్హులుగా గుర్తించి తొలగించడం జరిగింది అన్నారు. దీనిపై పలువురు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ డబుల్‌బెడ్ రూముల ఎంపిక యొక్క లబ్ధిదారుల పేర్లు,దరఖాస్తు చేసుకున్న వారిని తొలగించడానికి కారణమైన వివరాలను గ్రామాలకు ప్రతులు ఇవ్వాలని కోరారు. అందరికీ వివరాల ప్రతులను మా సిబ్బంది ద్వారా ఆయా గ్రామాల సర్పంచులకు,ఎంపీటీసీలకు ఇవ్వనున్నట్లు తహసీల్దార్ తెలిపారు. ఈ ఎంపిక చేసిన పేర్లను సంబంధితపై అధికారులకు నివేదిక ఇచ్చిన తర్వాత పై అధికారుల ఆదేశానుసారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు కేటాయించనున్నట్లు తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనెటి సంపత్‌యాదవ్,జెడ్పీటిసి వంగల తిరుపతిరెడ్డి,వైస్ ఎంపీపీ జూకంటి శిరీష అనిల్,ఆర్ఐలు ఉదయశ్రీ,వైశాలి ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌కు కృతజ్ఞతలు

### తెలిపిన పిఆర్టీయు టిఎస్ అధ్యక్ష కార్యదర్శులు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా ఉపాధ్యాయుల సౌకర్యార్థం జగిత్యాల జిల్లా కేంద్రంలో పదవ తరగతి స్పాట్ వాల్యూయేషన్ కేంద్రం ఏర్పాటు కోసం ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేసి,మంజూరు చేయించిన జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపి పుష్పగుచ్ఛం అందించి శాలు వాతో సన్మానించిన పిఆర్టీయు టిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు యాళ్ల అమర్‌నాథ్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ఆనందరావు.ఈ కార్యక్ర మంలో పిఆర్టీయు టిఎస్ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు ఎవిన్ రాజు, వూటూరి మహేష్,సంధి శ్రీనివాస్‌రెడ్డి,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పన్నాల లింగారెడ్డి,జిల్లా ఉపాధ్యాక్షులు భూపతి రావు,గుర్రం శ్రీనివాస్,జగిత్యాల రూరల్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వేణుగోపాల్‌రావు,బొమ్మకంటి శ్రీనివాస్,ధర్మపురి మండల అధ్యక్షులు రత్నాకర్‌రావు,జగిత్యాల అర్బన్ మండల ప్రధాన కార్యదర్శి శ్యామ్‌సుందర్,నాయకులు విజయ్‌రావు, తిరుపతి,తిరుపతి రాజు పాల్గొన్నారు.

## సేవ్ జర్నలిజం డే పురస్కరించుకొని తహశీల్దార్‌కు వినతి

### అందించిన గొల్లపల్లి మండల ప్రెస్‌క్లబ్ సభ్యులు

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో గురు వారం సేవ్ జర్నలిజం డే పురస్కరించుకొని ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు బొల్లె రాజన్న ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి రోడ్డుపై బైఠాయించి, ధర్నా నిర్వ హించి నిరసన తెలిపిన గొల్లపల్లి మండల ప్రెస్‌క్లబ్ సభ్యులు.అనంతరం వారు మాట్లాడుతూ జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని,తెలంగాణ రాష్ట్రంతో పాటు,దేశ వ్యాప్తంగా జర్న లిస్టులపై ఏదో ఒకరకంగా దాడులు జరుగుతూనే ఉన్నాయని, ఇలాంటి దాడులు జరుగకుండా జర్నలిస్టుల హక్కులను కాపాడే విధంగా చట్టపరమైన చర్యలు పోలీసులు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక కమిషన్ వెయ్యాలని,పత్రిక స్వేచ్ఛను కాపాడాలని,పాత్రికేయ వృత్తి వేతన భద్రత హక్కులను కల్పించి,జర్నలిజంను కాపాడాలని అన్నారు.అనంతరం గొల్లపల్లి మండల తహశీల్దార్ మధుకు ర్యాలీగా తరలివెళ్లి వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు బొల్లె రాజన్న,ప్రధాన కార్యదర్శి ముస్కు కరుణాకర్‌రెడ్డి,బొమ్మెన కుమార్,బుర్ర మహేష్‌గౌడ్,కట్ట శ్రీనివాస్,సందవేణి ప్రభాకర్,అంకం భూమయ్య,గందె వేణు,మహంకాళి చంద్రశేఖర్,ముస్కు అభిశేఖర్‌రెడ్డి, మద్దూరి నవీన్,బొనగిరి వెంకటేష్,పిట్టల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మహనీయులకు ఘన నివాళులు

*చందుర్తి, ప్రభాతవార్త :*

చందుర్తి మండలం మల్యాల గ్రామంలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు భగత్‌సింగ్, రాజ్‌గురు సుఖ్‌దేవ్‌ల వర్ధంతి సందర్భంగా విశ్వహింతూ పరిషత్ భజరంగ్‌దళ్, స్వామి వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో వీరి త్యాగాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మోత్కుపెల్లి మధు, లోకోజీ సతీష్ కుమార్, పొలాస ప్రమోదు, అల్లం మల్లేష్, మూడపెల్లి ముఖేష్, గొల్లపెల్లి సాయికృష్ణ, ఎలుమల లక్ష్మణ్, బుర్రి మల్లేశం, అల్లం గంగమల్లు, లోక గణేష , పొలాస గంగసత్తయ్య, ప్రతిభ విద్యాలయం విద్యార్థులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాలలోనే అధిక పోషక విలువలు

### జగిత్యాల సిడిపివో వీరలక్ష్మి

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*

చిరుధాన్యాలలోనే అధిక పోషక విలువలు ఉంటాయని,వాటిని ఆహారంగా వాడడం ద్వారా లోప పోషణను తగ్గించుకోవచ్చని జగిత్యాల సిడిపివో వీరలక్ష్మి అన్నారు.ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని పురానిపేట ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోషకాహారంపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్ర మంలో సిడిపివో వీరలక్ష్మి మాట్లాడుతూ చిరు ధాన్యాలైన రాగులు, కొర్రలు, జొన్నలు,



అరికెలు, సజ్జలు, సామలు, ఊదలు, లాంటి చిరు ధాన్యా లలో అధిక పోషక విలువలు ఉంటాయని, వీటిని ఆహారంగా తీసు కుంటే ఆరోగ్యంగా ఉంటామని వివరించారు. చిరు ధాన్యాలను ప్రతినిత్యం ఆహారంగా తీసు కుంటే బిపి, షుగర్, గుండె సంబంధిత వ్యాధులు, రక్తహీనత, క్యాన్సర్ తదితర అనారోగ్య సమస్యలు తలెత్తవన్నారు.పోషకాహార లోపాన్ని నివా రించడంలో మిల్లెట్ల పాత్రపై విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి బహుమతి ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులు, అంగన్వాడీ టీచర్లనే పోషణ్ అభియాన్ ప్రతిజ్ఞను నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పులి రమ, జిల్లా కోఆర్డినేటర్ మధు,ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఎల్ రాణి, స్వరూపారాణి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల భద్రతకై మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి

### టియుడబ్ల్యుజె జిల్లా శాఖ డిమాండ్

### ప్లకార్డులతో జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల నిరసన

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*

ప్రస్తుతం అటు దేశంలో,ఇటు రాష్ట్రంలో జర్నలిజం ఎదురుకుంటున్న సవాళ్లు, జర్నలి స్టులపై జరుగుతున్న దాడులు,కేసులతో పాటుగా, చివరికి హత్యల వరకు పరిస్థితి వెళ్లడం దురదృష్టకరమని,జర్నలిస్టుల భద్రతకై ప్రత్యేకంగా మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని టియుడ బ్ల్యుజె అధ్యక్ష,కార్యదర్శులు చీటి శ్రీనివాస్ రావు,ప్రధాన కార్యదర్శి మోరపల్లి ప్రదీప్‌కుమార్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లో కేంద్రంలోని స్థానిక తహశీల్ చౌరస్తా వద్ద తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు ఇండియన్ జర్నలిస్టు యూని యన్ ఆధ్వర్యంలో ఐజెయు జాతీయ శాఖ ఆదేశాల మేరకు గురువారం ప్లకా ర్డులతో నిరసన తెలిపారు. అంతకు ముందు భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల వర్ధంతి సందర్భంగా వారి చిత్రప టానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జర్నలిజం పట్ల దేశంలోనే పాలకుల నిర్లిప్తత



యావత్ జర్నలిస్టు లోకాన్ని ఆందోళనకు గురి చేస్తుందన్నారు. ఆయా మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు వేతనాలులేక,వేతనాలు ఉండి చాలి చాలని వేతనాలతో ఉద్యోగ భద్రత లేక,వేతన చట్టం అమలు కాక,గతంలో వేసిన ఆయా కమిటీల సిఫారసుల అమలు లేకపోవడం జర్నలిస్టుల సేవలు,వారి జీవితం వెట్టి చాకిరీగా మారిందన్నారు.ఒక మంచి సమాజ నిర్మాణం కోసం మీడియా కృషి చేస్తున్న తరుణంలో, నాలుగో స్థంభంగా పిలువబడే మీడియాకు స్వం తంత్రత ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. క్లిష్ట పరిస్థితిలో ఉన్న మీడియా బలహీ నతను ఆసరాగా చేసుకొని కొందరు పెట్టుబడి, కార్పోరేట్ దారులు తమ హస్తల్లోకి మీడియాని లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని అది ప్రజాస్వా మ్యంకు గొడ్డలిపెట్టుగా అభివర్ణించారు. ఇప్పటికైన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిజం, జర్నలిస్టుల హక్కులను హరించకుండా కాపా డాలని జర్నలిస్టుల భద్రత కోసం జర్నలిస్టు రక్షణ చట్టం లేదా ప్రత్యేక మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు.

## పోషణ పక్వాడ చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం

*బుగ్గారం,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చిన్నాపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో పోషణ పక్వాడ కార్యక్రమంపై పిల్లలకు అవగాహన కల్పించడం జరిగింది.ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి,ఏడబ్ల్యూటిల ఆధ్వర్యంలో విద్యా ర్థులకు చిరుధాన్యాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించి మొదటి, రెండవ బహుమతులు అందజేయడం జరిగింది.అనంతరం విద్యార్థులచేత చిరుధా న్యాలతో ఆరోగ్యంపై తగు సూచనలు చేస్తూ ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు,అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు


*జమ్మికుంట, ప్రభాత వార్త:*

టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు జమ్మికుంట కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్ కు తరలివెళ్ళమన్నారనే సమాచారం మేరకు జమ్మికుంట పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులను జమ్మికుంట పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ నాయకుల అక్రమ అరెస్టులను కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. అరెస్టు చేసిన కాంగ్రెస్ నాయకులను వెంటనే భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ వారు చేశారు పింగిళి రాకేష్, గూడెపు సారంగపాణి, పూదరి శివ కుమార్ గౌడ్, ఎండి. సలీం, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి

### జడ్పీటీసీ రాజేంధర్ రావు

*పెగడపల్లి - ప్రభాతవార్త :*



కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ కాసుగంటి రాజేంధర్ రావు అన్నారు. మండలం లోని రాజా రాంపల్లి గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరు కంటి వెలుగు కార్యక్రమంలో కళ్లను పరీక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాయిని సత్తమ్మ, మార్కెట్‌కమిటి చైర్మన్ లోక నిర్మల మల్లారెడ్డి, నంచర్ల సింగల్‌విండో చైర్మన్ మంత్రి వేణుగోపాల్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ రాజు అంజనేయులు, ఎంపిటిసీ సభ్యులు రవీంధర్, ఎంపీఓ మహేంధర్, మండల బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు సాయిని రవి, ఉప సర్పంచ్ రాజశేఖర్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ ఇటక్యాల కిరణ్, క్యాంపు మెడికల్ అధికారి ప్రేరణ, సిబ్బంది మహేంధర్ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, తార, వెంకటలక్ష్మి, హరిమాలతీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్‌సింగ్ 92వ వర్ధంతి వేడుకలు

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండల కేంద్రంలో సిపిఐ మండలశాఖ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ 92వ వర్ధంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్‌సింగ్ చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మంచికట్ల రమేష్, సిపిఐ జిల్లా వ్యవసాయశాఖ ఉపాధ్యక్షుడు సోమా నాగరాజు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు అజ్జ వేణు, జిల్లా రైతు సంఘం కార్యదర్శి మంత్రి చంద్రన్న, లక్ష్మణ్, అంకం బాలరజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పుట్టల మల్లన్న కల్యాణ వేడుకలు

కోనరావుపేట,ప్రభాతవార్త

కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామ శివారులో ఉన్న పుట్టల మల్లన్న కళ్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురువారం ఆలయంలో మల్లన్న,కేతమ్మ,మేడలమ్మ, పుట్టల ఎల్లమ్మ, మునిరాజుల కళ్యాణ వేడుకలను అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించగా, కళ్యాణాన్ని వీక్షించేందుకు చుట్టు పక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అనంతరం పట్నాలు వేసి, భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వాహకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు శ్రీనివాస్,గంగాధర్, ఆలయ కమిటి చైర్మన్ మహేష్,ఉపాధ్యక్షులు కొమురయ్య,మాజీ చైర్మన్ పబ్బ అంజయ్య,మానుక సత్యంతో పాటు భక్తులు పాల్గొన్నారు.



# భగీరథ ప్రయత్నం..!

-వ్యవసాయ బావుల తవ్వకాలు

-పాత పద్ధతులను అవలంబిస్తున్న రైతులు

-బోరుబావులకు స్వస్తి పలుకనున్న రైతులు

-బావుల తవ్వకాని రైతుల ఆసక్తి



కోనరావుపేట,ప్రభాతవార్త

పూర్వం శివుడి నెత్తిన ఉన్న గంగను భూవికి తీసుకవచ్చేందుకు భగీరథుడు ఎంత తప్పస్సు చేశాడో.. అదే మాదిరిగా రైతులకు నీళ్ల కోసం ఎప్పుడూ తిప్పలు తప్పడం లేదు.వ్యవసాయ బావుల పై ఆధారపడి పంటలు సాగు చేసే రైతులు వాటి స్థానంలో కొద్ది బోరు బావులు వచ్చాయి. కానీ వాటి నుంచి నీళ్ల ఆశినంతగా రాకపోవడం, బోరు బావులు చెడిపోవడంతో మరమ్మతులకు ఇబ్బందులు పడడం లాంటి సమస్యలను తట్టుకోలేని, రైతులు తిరిగి వ్యవసాయ బావులను తవ్వించేందుకు మొగ్గు చూపుతున్నారు. వ్యవసాయ రంగంలో ఆధునిక పద్దతులు, సాంకేతికంగా మార్పులు చోటు చేసుకున్నప్పటికి, పంటల సాగుకు మాత్రం బావుల నుంచే పంట పొలాలకు అందించడం జరుగుతుంది. అందులో భాగంగా కోనరావుపేట మండలం రామన్నపేట, నాగారం, పల్లిమక్త గ్రామాల్లో రైతులు వ్యవసాయ బావులు తవ్వించే పనిలో పడ్డారు. గత యేడాది సైతం జేసీబీ సహాయంతో పల్లిమక్త గ్రామంలో పదుల సంఖ్యలో రైతులు తమ పంట పొలాల వద్ద వ్యవసాయ బావులను తవ్వేందుకు రూ.లక్షల వెచ్చిస్తున్నారు. దీంతో వాటిలో పుష్కలంగా నీరు చేరింది. వ్యవసాయ బావులు తవ్వడం వలన ఊటల ద్వారా బావుల్లోకి నీరు రావడంతో బావి నిండి పంట పొలాలకు సాగు నీటి కొరత లేకుండా పోతుంది. అదే బోరుబావులకు ఒక ఊట నీరు రాకపోయిన, ఆ బోరు కాస్త మొరాయించడం చోటుచేసుకుంటుంది. ఇలాంటి పరిస్థితులను చూసిన రైతులు పాత పద్దతిలోనే వ్యవసాయ బావులను తవ్వించేందుకు ముందుకు వచ్చారు. బావులను తవ్వించడం వలన ఖర్చు ఎక్కువ అయినప్పటికి, బావిలోకి నీరు రాకపోయిన తిరిగి పూడికతీత తీస్తే చాలు బావిలోకి ఊటల ద్వారా నీరు వచ్చి చేరుతుంది. అందుకే మిషిన్‌ల ద్వారా రైతులు పంటల పొలాల వద్ద, వారికి అనుగుణంగా ఉన్న ప్రాంతాల్లో బావులను తవ్విస్తున్నారు. వచ్చే యేడాది నాటి మల్కపేటలో నిర్మాణం పూర్తి చేసుకున్న 3.5 నీటి సామర్థ్యం గల ప్రాజెక్ట్ మండల రైతులకు అందుబాటులోకి వస్తుంది. దీంతో భూగర్భ జలాలు పైపైకి రావడంతో వ్యవసాయ బావుల్లో పుష్కలంగా నీరు ఉంటుంది. ఇప్పటికే కొలనూర్‌లో మినీ రిజర్వాయర్ పూర్తి కావడంతో, అందులో సామర్థ్యం వరకు నీరు ఉండడంతో చుట్టు పక్కల గ్రామాల్లో భూగర్భ జలాలు ఆశించినంతగా ఉన్నాయి. అదేవిధంగా అన్ని గ్రామాల్లో చెరువు, కుంటల్లో కూడా వర్షం నీరు వచ్చి చేరడంతో గ్రామాల్లో నీటి కొరత లేకుండా పోయింది. అదేవిధంగా ప్రభుత్వం సైతం వ్యవసాయ రంగానికి నిరంతరంగా 24 గంటల విద్యుత్ సరఫరా చేయడంతో మరింతా బావులను తవ్వించేందుకు రైతులకు ప్రోత్సహం అందినట్లు అయింది. అదేవిధంగా కోనరావుపేట మెట్టప్రాంతం కావడం రబీ సీజన్‌లో బోరు, వ్యవసాయ బావుల పై ఆధారపడి పంటలు సాగు చేసుకుంటారు. దీంతో నీటి నిల్వలు పుష్కలంగా ఉండాలంటే కేవలం, వ్యవసాయ బావుల రైతులకు దిక్కుగా మారాయి. రామన్నపేట గ్రామంలో కనుకయ్య అనే వ్యక్తి జేసీబీ మిషిన్ ద్వారా బావిని తవ్వడంతో రాయి వచ్చినప్పటికి, నీరు కూడా పుష్కలంగా వచ్చింది. దీంతో మరింతా లోతు తవ్వితే నీరు సంవృద్ధిగా ఉంటుందని రైతు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏది ఏమైనా పంటల సాగు కోసం వ్యవసాయ బావులను తవ్వేందుకు రైతులు మొగ్గుచూపుతున్నారు. అదేవిధంగా పాడు బడ్డ బావులను సైతం సద్వినియోగం చేసుకునేలా పనిలో పడ్డారు. పంటల సాగు కోసం నీళ్ల కోసం రైతులు మాత్రం భగీరథ ప్రయత్నం మాత్రం చేస్తున్నారని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# గొర్రెల మంద పై కుక్కల దాడి..

-దాడి ఘటనలో 15 మృతి

-ప్రభుత్వం ఆదుకోవాలి

బాధితుడి వేడుకోలు

కోనరావుపేట,ప్రభాతవార్త

కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలో గొర్రెల మంద పై కుక్కలు దాడి చేశాయి. ఈ దాడి ఘటనలో 15 గొర్రె పిల్లలు మృతి చెందాయి. గ్రామానికి చెందిన ఎక్కల్ దేవి పర్వతాలుకు చెందిన గొర్రె పిల్లలు ఉండే మంద పై దాడి చేయడంతో అక్కక్కడికే మృతి చెందాయి. గురువారం మేత తీసుకపోయిన పర్వతాలు మధ్యహ్నం పూట తిరిగి కొట్టంకు తీసుకవచ్చి కట్టివేసి, ఇంటికి వెళ్లాడు. అదే సమయంలో ఒక్కసారిగా కొట్టంలో ఉన్న గొర్రెల మంద పై దాడి చేసి చంపేశాయి. ఈ దాడిలో రూ.లక్ష వరకు నష్టపోయినట్లు బాధితుడు తెలిపాడు. తనకు జరిగిన నష్టపరిహారాన్ని ప్రభుత్వం



అందజేయాలని పర్వతాలు వేడుకున్నాడు. గ్రామంలో కుక్కల బెడద తీవ్రంగా ఉందని, వాటిని నియంత్రించేలా గ్రామ పంచాయతీ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

-ఎంపీపీ చంద్రయ్యగౌడ్

-ధర్మారం గ్రామంలో కంటి వెలుగు ప్రారంభం

కోనరావుపేట,ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు పరీక్ష శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ చంద్రయ్యగౌడ్ కోరారు. గురువారం కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో కంటి వెలుగు పరీక్ష శిబిరాన్ని సర్పంచ్ గున్నాల అరుణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రతి ఇంటిలో ఒక్కరూ కూడ కళ్ల సమస్యలతో బాధపడవద్దనే ఉద్దేశ్యంతోనే కంటి వెలుగును ఊరూరా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రెండో విడుత కంటి వెలుగుకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. అవసరమైనా వారికి అద్దాలతో పాటు ఉచితంగా మందులను అందజేయడం జరుగుతుందన్నారు. ఆపరేషన్ ఉన్నవారికి ప్రభుత్వమే చేయిస్తుందని, బాధితులు ఎవరూ కూడా బాధపడవద్దన్నారు. ప్రతి ఇంటికి కంటి వెలుగు చేరేవరకు పరీక్ష కేంద్రం ఇక్కడే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరుణ, కార్యదర్శి అభిలాస్, వార్డు సభ్యులు వెంకన్న,బత్తుల రేఖ,నాయకులు గున్నాల లక్ష్మణ్,బాపిరెడ్డి, సిద్దంశెట్టి శ్రీనివాస్,గోపాల్‌రావు, ఆసరి దేవయ్య, రవి,ఎల్లయ్య, అంజనేయులు, బుజ్జయ్య,ప్రశాంత్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




# కక్ష పూరిత రాజకీయాలతో రాహుల్‌కు జైలు శిక్ష

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



బిజెపి చేస్తున్న కక్షపూరిత రాజకీయలతో కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధికి శిక్ష వేస్తున్నారని పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ఆరోపించారు.గురువారం రాహుల్ గాంధికి సూరత్ కోర్టులో పరువు నష్టం కేసులో 2 సంవత్సరాలు శిక్ష విదించినందకు పట్టణంలోని గాంధి విగ్రహం వద్ద శాంతి దిక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ రాహుల్ గాంది నిర్వహించిన జోడో యత్రలో ప్రజల నుండి వస్తున్న ఆదరణ ఓర్వలేకనే 2019 జరిగిన పార్లమెంట్ ఎన్నికల సభలో మోడి గురించి చేసిన ఆరోపణలపై శిక్ష విధించడం కుట్రపూరిత రాజకీయం అని అన్నారు.ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఎన్నో ఆరోపణలు చేసుకోవడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల సమయంలో సాధారణ మైనప్పటికి బిజెపి రాద్దాంతం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌సెల్ అధ్యక్షుడు ఆకునూరి బాల్ రాజ్, బ్లాక్ అధ్యక్షుడు సూర దేవరాజ్, కాముని వనిత, చోప్పదండి ప్రకాష్, బాను, శ్రీనివాస్,రాజు, నర్సయ్య, శ్రీనివాస్ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణవేణి పాఠశాలలో ట్రెడిషనల్ డే

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



శ్రీకృష్ణవేణి పాఠశాలలో ఉగాది పండగను పురస్కరించుకొని తెలుగు కొత్త సంవత్సరం ను ట్రెడిషనల్ డే ను ప్రిన్సిపల్ రాజిరెడ్డి గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులచే సంప్రదాయ దుస్తులతో ఉగాది ప్రాముఖ్యతను వివరించారు.భారతదేశం భిన్న సంస్కృతులకు నిలయం కాబట్టి మనము పాశ్చాత్య కాకుండా మన పద్దతులు మన అలవాట్లను చేసుకోవాలని అన్నారు.వివిధ రకాల వేశాధరణ విద్యార్థులను అబినందించారు.

# ఫారెస్ట్ చదును చేసిన వారి పై కేసు నమోదు

-తహసీల్దార్ ఎదుట ఇద్దరి బైండోవర్

-ఎస్ఐ రమాకాంత్

కోనరావుపేట,ప్రభాతవార్త

కోనరావుపేట మండలంలోని కమ్మరిపేట తండాలోని రిజర్వ్ ఫారెస్ట్‌ను అక్రమంగా చదును చేసిన ఇద్దరి వ్యక్తులు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.గురువారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. వట్టిమల్ల గొల్లపల్లి శివారులో రిజర్వ్ ఫారెస్ట్ భూమిలోకి అక్రమంగా ప్రవేశించడమే కాకుండా, దానిని ఆక్రమించుకోవాలనే ఉద్దేశంతో ట్రాక్టర్ల సహాయంతో ప్లాంటేషన్ చేసిన ప్రదేశాన్ని ధ్వంసం చేసిన ఘటనలో కమ్మరిపేట తండాకు చెందిన భూక్య భూపతి, బానోతు వినోద్‌ల పై ఫారెస్ట్ అధికారులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.ఆ ఇరువురిని తహసీల్దార్ నరేందర్ ఎదుట బైండోవర్ చేయడం జరిగిందన్నారు. ఇలాంటి చర్యలకు ఎవరు పాల్పడిన ఉపేక్షించేది లేదని ఎస్ఐ రమాకాంత్ హెచ్చరించారు.

# నిర్దేశించిన షెడ్యూల్ మేరకు పకడ్బందీగా పోషణ పక్షం అమలు

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం పోషణ పక్షం కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో పోషణ పక్షం పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మార్చి 20 నుంచి ఏప్రిల్ 3 వరకు పోషణ పక్షం కింద నిర్దేశించిన కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలలో చిరు ధాన్యాల వినియోగం వల్ల కలిగే లాభాల పట్ల విస్తృత స్థాయిలో ప్రచారం కల్పించాలని, చిరు ధాన్యాలలో ఉండే పోషక విలువలు పూర్తి స్థాయిలో వివరించాలని అధికారులకు సూచించారు. పోషణ పక్షం షెడ్యూల్ ప్రకారం మార్చి 23, 24 తేదీల్లో ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో చిరు ధాన్యాల వినియోగం వల్ల కలిగే ఉపయోగాలు వివరించాలని, మార్చి 25, 27న మహిళలలో అనీమియా నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో టి 3 టెస్ట్ టాక్, ట్రీట్ అనే నినాదంతో అవగాహన కల్పించాలని తెలిపారు. మార్చి 28న అనీమియాపై వైద్యులు పోషక కాహార నిపుణులతో అవగాహన కల్పించాలని, మార్చి 29న జిల్లాలోని కళాశాలల్లో చిరుధాన్యాల వినియోగంపై అవగాహన కల్పిస్తూ వర్క్‌షాప్ నిర్వహించాలని, మార్చి 31న యోగా ప్రాముఖ్యతపై అంగన్‌వాడీ టీచర్లు, సూపర్ వైజర్లకు వివరించచాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, డిఆర్‌డిఓ శ్రీధర్, డిఈఓ మాధవి, డిఎండబ్ల్యూఓ మేరాజ్ మహమ్మద్, సెక్షన్ సిబ్బంది అనిల్, సిడిపిఓలు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# ప్రజలు విధిగా ఆస్తి పన్ను బకాయిలు 31 మార్చిలోపు చెల్లించాలి





**- నగర అభివృద్ధికి తోడ్పడాలి - జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజలు విధిగా ఆస్తి పన్ను బకాయిలు మార్చి 31లోగా చెల్లించాలని జగిత్యాల .జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష పేర్కొన్నారు.మున్సిపల్ చైర్‌పర్సన్ గోలి శ్రీనివాస్ అధ్యక్షతన ఆస్తి పన్నుల వసూలుపై ఏర్పాటు చేసిన మున్సిపల్ అత్యవసర సమావేశంకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష.ఈ సందర్భంగా కలెక్టర్ వార్డు వారీగా ఇంటి పన్నుల బకాయిలపై సమీక్ష చేయడం జరిగింది.కలెక్టర్ మాట్లాడుతూ వార్డు సభ్యులు అందరూ పట్టణ అభివృద్ధికై 100 శాతం పన్నులు వసూలుకై ప్రజలకు అవగాహన కల్పించాలి.వార్డు యందు 100 శాతం పన్నులు వసూలు చేయించి సహకరించాలని అన్నారు.ఎక్కువ మొత్తంలో బకాయి ఉన్న వారిని గుర్తించి వారికి అవగాహన కల్పిస్తూ వసూలు చేయించాలి.ఒకేసారి పన్ను చెల్లించలేని యెడల పాక్షికంగా చెల్లించే వెసులుబాటు ఉన్నదని తెలిపారు.డిస్కౌంట్,వడ్డీ మాఫీ లాంటి అవకాశాలు ఏమి లేవని,ఇట్టి విషయంలో ప్రజలలో నెలకొన్న అపోహలు నివృత్తి చేసి పన్నులు కట్టించాలని తెలిపారు.100 శాతం పన్నులు వసూలు చేయని యెడల 15వ ఫైనాన్స్ గ్రాంట్స్ నిలిపివేయబడునని కావున పట్టణ అభివృద్ధికై 100 శాతం ఇంటి పన్ను వసూలు చేయించాలని తెలిపారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ గోలి శ్రీనివాస్ మాట్లాడుతూ కలెక్టర్ సూచనల ప్రకారం పట్టణ అభివృద్ధికై 100 శాతం పన్నుల వసూలుకై వార్డు సభ్యులందరు సహకరిస్తామని జగిత్యాల పట్టణం ముందంజలో ఉండే విధంగా కృషి చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మంద మకరంద్,మున్సిపల్ కమిషనర్ బి.నరేష్,వార్డు కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు,అధికారులు పాల్గొన్నారు.

# టిబి నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ అమలు

**- 2025 నాటికి దేశంలో టిబి నిర్మూలనే లక్ష్యంగా కృషి**

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** టిబి వ్యాధి నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ తెలిపారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో నిక్షయ పోషణ యోజన పోస్టర్‌ను కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ 2025 నాటికి టిబి రహిత భారత దేశం రూపొందించాలనే లక్ష్యం నిర్దేశించుకొని, దానికి తగిన విధంగా కార్యాచరణ రూపొందించుకొని అమలు చేస్తున్నామని, విస్తృతంగా గ్రామాలలో, మున్సిపల్ వార్డులలో, టిబి లక్షణాల పట్ల అవగాహన కల్పిస్తూ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి అవసరమైన చికిత్స అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అందకు ముందు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో టిబి నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై డిఎంహెచ్ఓ ప్రమోద్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని 8.7లక్షల జనాభాను కవర్ చేస్తూ 5టిబి సెంటర్లను ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు.జిల్లా ఆసుపత్రిలో టిబి వ్యాధి గ్రస్తులకు ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## నేడు అంతర్జాతీయ క్షయ వ్యాధి దినోత్సవం

**- క్షయ వ్యాధీపై విద్యార్థులకు అవగాహన సదస్సు**

**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వం బాలుర పాఠశాలలో అంతర్జాతీయ క్షయ వ్యాధీ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు క్షయ వ్యాధీపై అవగాహన సదస్సును నిర్వహించారు. జమ్మికుంట ప్రభుత్వ హస్పటల్ లో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్ రాజు ఆధ్వర్యంలో విద్యార్థులకు క్షయ వ్యాధీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పిల్లలకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసినట్లు ల్యాబ్ టెక్నీషియన్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు విద్యార్థులకు టిబి క్షయ వ్యాధీపై అవగాహన కల్పించామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హస్పటల్ ల్యాబ్ టెక్నీషియన్ రాజు, స్టాఫ్ నర్స్ స్వప్న, ఏఎన్ఎం రాధ, పలువురు ఆశా వర్కర్లు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# సింగరేణికి అనుకులంగా హై కోర్టు తీర్పు

**- రేపటి మన రూపంకు...జూన్30 తర్వాత ఎన్నికలకు...?**



**రామగిరి, మార్చి23, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థలో ఏడోసారి జరుగాల్సిన కార్మికన్నల ఎన్నికల నిర్వహణ వల్ల ప్రసుత్తం బొగ్గు ఉత్పత్తికి సమయం ప్రధానంగా కీలకమని సంస్థ సంస్థలో ఉన్న 43వేల మంది కార్మికుల అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలోకి తీసుకొని గడువును ఇవ్వాలని కోరుతూ హైకోర్టులో సింగరేణి సంస్థ వేసిన ఫీల్‌పై తీర్పు సంస్థకు సానుకూలంగా వెలువడింది. అయితే ఇదే తీర్పు వెలువడుద్దని "వార్త దిన పత్రిక" గత రెండు సార్లు ప్రముఖంగా కథనాలను ప్రచురించిన విషయం తెలిసిందే. అయితే వార్త చెప్పినట్టే హై కోర్టు తీర్పు గురువారం వెలువడింది. దీంతో సింగరేణిలో ఉన్న కార్మికన్నలు ఎన్నికలపై సృష్టమైనా తీర్పు, ఎన్నికులు ఎప్పుడెప్పుడా అని ఉత్కంఠంగా చూస్తున్న ఎదురు చూపులకు తెరపడింది. దీంతో సింగరేణిలో కార్మికన్నల గుర్తింపు ఎన్నికలు మూడు నెలలు లేనట్టే అని స్పష్టమైంది. అయితే ఈ తీర్పులో కొన్ని సూచనలు కూడా చేసినట్టు, అయితే జూన్30 తర్వాతనే ఎన్నికల నిర్వహణకు సిద్ధం చేసుకోవాలని సింగల్ ఇచ్చినట్టు విశ్వసనీయంగా తెలిసింది. అలాగే తీర్పులో కొన్ని సూచనలు చేసినట్టు సమాచారం. అవేంటో అనేవి మాత్రం అధికారికంగా తెలియాల్సింది. అదే విధంగా జూన్30 తర్వాత ఎన్నికలు నిర్వహణ..... కాలమేరుగు..అనేది జగమేరుగు సత్యం. రేపటి మన రూపం. మన జీవితాలకే సృష్టంగా ఎవ్వరు హామీ ఇవ్వలేరు. అలాగే జూన్30 తర్వత నెలకొనే రాజకీయ, కార్మిక సంఘాల పరిస్థితులు ఏంటో.. సింగరేణిలో జరుగాల్సిన ఏడోసారి కార్మికన్నల ఎన్నికలు"కలేనా అని వాదన మాత్రం కార్మిక సంఘాల్లోని, వివిధ రాజకీయ నాయకుల్లోంచి తీవ్రంగా వినిపిస్తుంది. ఇందుకు కారణాలేంటో.... కాలానికి అనుగుణంగా ఏర్పాడే వివిధ పరిస్థితులేంటో... దాంతో సింగరేణిలో ఎన్నికల నిర్వహణపై ఓ సర్వే ద్వారా ఓ కథనంలో బయటకు తీసుకచ్చే ప్రయత్నం చేద్దాం.

## అన్ని వర్గాల, మతాల అభివృద్ధికి పాటుపడుతున్న సిఎం కేసీఆర్

**- పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,**

**- జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్**

**సారంగాపూర్,ప్రభాతవార్త :** అన్ని వర్గాల,మతాల అభివృద్ధి కృషికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.సారంగాపూర్ మండల కేంద్రంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆదేశాల మేరకు గురువారం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రాకన్న ముందు జగిత్యాల నియోజకవర్గంలో 20 వేల ఎకరాల పంట సాగైతే నేడు 60 వేల ఎకరాల్లో పంట సాగు కేసిఆర్ పనితనానికి నిదర్శనం అని అన్నారు.2900 ఎకరాలలో పసుపు పంట పండిస్తే మద్దతు ధరలేక రైతు నష్టపోతే బాండ్ పేపర్ రాసిచ్చిన అరవింద్‌కు మద్దుతు ధర ఇచ్చే దిక్కు లేదని అన్నారు.మాయ మాటలతో కవితమ్మపై గెలిచిన వ్యక్తి అరవింద్అని అన్నారు.గతంలో సిలిండర్ ధర రూ.500 ఉంటే నేడు బిజెపి పాలనలో రూ.1200 అయ్యిందని మండి పడ్డారు. వ్యవసాయంలో వాడే పొటాస్,డాప్,20-20 ధరలు పెంచి,డిజీల్, పెట్రోల్ ధరలు పెంచి పేద ప్రజల నడ్డి విరిస్తున్నారని కేంద్ర ప్రభుత్వంపై మండి పడ్డారు. క్రూడాయిల్ 120 డాలర్లు ఉంటే 70 ఉన్న పెట్రోల్ క్రూడాయిల్ 70 డాలర్లు ఉంటే నేడు 110 పెట్రోల్‌కు పెరిగిందన్నారు. జగిత్యాల నియోజకవర్గంలో రేచపల్లి, కొల్వాయి, రామాలయం, పోలాస పొలేస్తేశ్వర్, బీర్‌పూర్ నరసింహస్వామి ఇలా అనేక ఆలయాలకు నిధులు కేటాయించామని అన్నారు.బిజెపి ప్రభుత్వం ఏ ఒక్క ఆలయానికి అయిన నిధులు కేటాయించిందా అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుర్రాల రాజేంధర్‌రెడ్డి,ఎంపిపి కొల జమున, జెడ్పిటిసి మనోహర్‌రెడ్డి,కెడిసిసి జిల్లా మెంబర్ ముప్పాళ్ల రామ్‌చందర్‌రావు, జిల్లా రైతుబంధు సభ్యులు కొలుముల రమణ,వైస్ ఎంపిపి సురేంధర్, పాక్స్ చైర్మన్ మల్లారెడ్డి, నరసింహారెడ్డి, మండల రైతుబంధు సమితి కన్వీనర్ కొల శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు మల్లేషం, ఎంపిటిసి ఫోరం సుధాకర్‌రావు, పార్టీ వివిధ అనుబంధ సంఘాల కార్యవర్గ సభ్యులు యువకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





# కబ్జా కోరల్లో కాల్వ కనుమరుగుపై విచారణలు

**వార్త కథనాలకు ఎస్సారెస్పీ అధికారుల స్పందన**

- దిగువ రైతులకు ఫిర్యాదు,కథనాలతో వెలుగులోకి నిజం
- సంతోషంతో కృతజ్ఞతలు తెలిపిన రైతులు




**రామగిరి, మార్చి23, ప్రభాతవార్త:** గత కొద్దిరోజుల క్రితం ఎల్4 ఎస్సారెస్పీ నుంచి ఉన్న (డీపీ)కాల్వకు దిగువ రైతుల ఫిర్యాదు, గత రెండు సార్లు వార్త దినపత్రికలో ప్రముఖంగా ప్రచురించిన కథనాలకు సంబంధిత ఎస్సారెస్పీ అధికారుల స్పందించారు. ఈ వ్యవహారంపై డీఈఈ కొవ్వూరి రాజేందర్ ఆదేశాలతో గత రెండు రోజులుగా సర్వే నిర్వహించారు. కాగా మొదటి సర్వే రోజైన మంగళవారం పూర్తిస్థాయిలో వివరాలలేమితో ఎల్3,4 వరకు సర్వేతో సమస్య పరిష్కరం కాలేదు. దీంతో గురువారం మారో మారు సర్వేను అధికారులు మండల ఎస్సారెస్పీ ఈఏ ప్రవీణ్, వర్క ఇన్స్పెక్టర్ సదానందంల ఆధ్వర్యంలో పూర్తి చేశారు. ఈక్రమంలో వార్త దిన పత్రికలో ముద్రించిన ప్రాంతంలో పాటు కాల్వ ఉన్న మ్యాప్ ప్రకారం తదితర రైతులతో కలిసి సర్వేను నిర్వహించిన అధికారులు రామగిరి మండలంలో ఆదివారంపేట్, నవాబ్‌పేట్ గ్రామాల శివారులో గల ఎల్4 ఎస్సారెస్పీ నుంచి ఉన్న (డీపీ)కాల్వ కబ్జా కోరల్లోకి గురై కనుమరుగైంది కనుగొన్నారు. ఈక్రమంలో సంబంధిత రైతులతో మాట్లాడిన అధికారులు ప్రసుత్తం వరి పంట ధాన్యం చేతికచ్చే స్థాయిలో ఉన్నందున పంట కోతలు పూర్తయ్యాకా క్వాలను వాడుకలోకి వచ్చే విధంగా పూడిక తీయించుకుంటామని అన్నారని ఏఈ పేర్కొన్నారు. అదే విధంగా సంబంధిత అంశంపై డీఈఈ కొవ్వూరి రాజేందర్‌కి వివరించడం జరిగిందన్నారు. అలాగే (డీపీ)కాల్వ కబ్జా కోరల్లోకి గురై కనుమరుగైన



ప్రాంతంలోని సంబంధిత వారికి నోటీసులు ఇవ్వాలని ఆదేశించినట్టు కూడా ఆయన పేర్కోన్నారు. ఈక్రమంలో ఎల్4 ఎస్సారెస్పీ నుంచి ఉన్న (డీపీ)కాల్వకు దిగువ రైతులు పలువురు వార్త దిన పత్రిక తమ సమస్యను స్వయంగా తెలుసుకొని పలుమార్లు ప్రముఖంగా ప్రచురించడంతో పాటు, వారి చోద్యం (నిర్లక్ష్యంను) ప్రచురించి సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వీడే విధంగా వారి ప్రయత్నం చేసి తక్షణమే కదలిక తీసుకచ్చినందుకు, అదే విధంగా సంబంధిత డివిజన్, మండల స్థాయి అధికారులకు రెండు రోజులుగా సర్వే చేసి కబ్జా కోరల్లో గురై కనుమరుగైన డీపీ కాల్వను కనుగొన్నందుకు రైతులు సంతోషం వ్యక్తం చేశారు అదే విధంగా వార్త యాజమాన్యంకు, సంబంధిత అధికారులకు కృషికి కృతజ్ఞతలు తెలిపారు.

**అన్ని కాల్వలపై దృష్టిపెట్టాలి.. రైతులు**

సంబంధిత ఎల్4 ఎస్సారెస్సీ ఒక కాలువ నుంచి వున్న పలు డీపీ పిల్ల కాలువలు కనబడటం లేదని ఆరోపణలు వెలువడుతున్నాయి. వాటన్నింటిపై పూర్తిస్థాయిలో సర్వేను చేసి కనుగొని వాటి ద్వారా దిగువ రైతులకు నీరందించి ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యం రైతులు రాజు చేయడంకు కృషి చేయాలని కోరుతున్నారు. ఈ దశగా సంబంధిత అధికారులు ఎన్నడో చర్యలు తీసుకుంటారో మారో కథనం ద్వారా బయటకు తీసుకచ్చే ప్రయత్నం చేద్దాం.

# చరిత్రకారుల విగ్రహాలు ఏర్పాటు చేయటమే మా లక్ష్యం

- జడ్పీ చైర్మన్ పుట్ట మధు



**మంథని - ప్రభాతవార్త:** మంథని ప్రాంత ప్రజలకు నిత్య గుర్తుండే విధంగా చరిత్రకారుల విగ్రహాలను ఈప్రాంతంలో ఏర్పాటు చేయటమే మాలక్ష్యమని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. గురువారం మంథని బొక్కలవాగు వంతెన పక్కన బిసిల ఆరాధ్యదైవం బిసి మండల్‌విగ్రహా ఏర్పాటుకు ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బిసీల్లో విద్యాతో పాటు రాజకీయాల్లో మార్పుతీసుకవచ్చిన మహానీయుడు బిసి మండల్ అని ఆయన అన్నారు. బిసి అభివృద్ధి కోసం ఆలోచించి వందేళ్ల క్రితం నుండే పోరాటం చేసిన చరిత్రకారుల విగ్రహాలను ఏర్పాటు చేసేవిధంగా చూస్తున్నామన్నారు. మహానీయుల స్పూర్తితో ప్రతి ఒక్కరు ముందుకురావాలని నియోజకవర్గంలో అధికశాతం ఉన్న బిసి ఎస్సీ, ఎస్టీ, మైనార్టీతో పాటు అగ్రవర్ణాల్లోనిపేదల చైతన్యం కోసం మహానీయుల చరిత్రను తెలిపే విధంగా కార్యక్రమాలను చేపట్టామన్నారు. అదేవిధంగా బీహార్‌లోని బిసి మండల్ జన్మస్థలాన్ని సందర్శించటానికి వెలుతున్నట్లు ఆయన తెలిపారు.నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో ఉన్న వారిపై ఒకే కుటుంబం 40సంవత్సరాలు పాలించిందన్నారు. బలహీన వర్గాల్లో చైతన్యం రాకపోతే ఇంకా బానిసలుగానే బతుకాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, ఎంపిపి కొండ శంకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, మండల పార్టీ అద్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, మండల సర్పంచ్‌ల ఫోరం అద య్క్షుడు కనవేన శ్రీనివాస్‌తో పాటు కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రశ్న పత్రాల లీకేజీలో బీజేపీ, బిఆర్ఎస్ పార్టీల హస్తం

- టీఎస్‌పిఎస్‌సి బోర్డు రద్దుచేయాలి - బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిషాని రామచంద్రం
- మానకొండూర్‌లో బీఎస్పీ రిలే నిరాహార దీక్ష

**మానకొండూర్, ప్రభాతవార్త :** గ్రూప్–1 పేపర్ లీకేజీలో బీజేపీ, బిఆర్ఎస్ పార్టీల హస్తం ఉందని బహుజన్‌సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిషాని రామచంద్రం అన్నారు. గురువారం మానకొండూర్ మండలకేంద్రంలోని పల్లెమీది బస్టాండ్ వద్ద బహుజన్‌సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహారా దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నిషాని రామచంద్రం మాట్లాడుతూ తెలంగాణలో 30లక్షల మంది నిరుద్యోగులు ఎంతో కష్టపడి పోటీ పరీక్షల కోసం పొట్ట చేత పట్టుకొని పట్నాలకు పోయి లక్షలు అప్పుచేసి ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతుంటే బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రశ్న పత్రాలను అమ్ముకుందని ఆరోపించారు. టీఎస్‌పిఎస్‌సి బోర్డు చైర్మన్ ప్రభుత్వంకి పనిమనిషిలాగా మారిపోయారన్నారు. తెలంగాణ పోటీ పరీక్షలు కూడా సమర్థవంతంగా నిర్వహించలేని అసమర్థులు ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. కల్వకుంట్ల తారకరామారావు నైతిక భాద్యత వహించి రాజీనామా చేయాలన్నారు. టీఎస్‌పిఎస్‌సి బోర్డును రద్దుచేయాలని డిమాండ్‌చేశారు. గ్రూప్–1 పోటీ పరీక్ష రద్దుచేసి, బాధ్యులైన బోర్డు చైర్మన్ జనార్ధన్‌రెడ్డిపై క్రిమినల్ కేసు నమెదు చేయాలన్నారు. సిబిఐ, సిట్టింగ్ జడ్జి చేత పేపర్ లీకేజీల విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. బోర్డులో అవకతవకలు జరిగితే బోర్డు చైర్మన్ స్పందించి ప్రెస్ మీట్ పెట్టాలి కానీ మంత్రి కేటీఆర్ ఎందుకు మాట్లాడుతున్నారన్నారు. ప్రశ్న పత్రాల లీకేజీ వ్యవహారంలో బీజేపీ నేతలతో పాటు మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవితల హస్తం ఉందన్నారు. కవితను అరెస్టు చేయాలని అన్నారు. బోర్డు మెంబర్స్ అందరు అధికార పార్టీలో పనిచేసినవారే అన్నారు. అమెరికాలో ఉన్నవారికి, అవుట్ సోర్సింగ్ ఉద్యోగం చేసేవారికి, జాగృతి సంస్థలో పనిచేసేవారికి ప్రశ్న పత్రాలు లీకు చేసి ఇవ్వడానికి సిగ్గులేదా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బోర్డుని రద్దుచేసి, చైర్మన్‌పై కేసు పెట్టి సిట్టింగ్ జడ్జి చేత విచారణ చేసి సీబీఐ కి కేసు అప్పగించకపోతే పార్టీ ఆధ్వర్యంలో నిరుద్యోగుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాటం ఆడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో బుద్ధి చెప్పాలన్నారు. ముందుగా జిల్లా ఇంచార్జ్ మంద బాలయ్య దీక్షను ప్రారంభించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు నల్లాల శ్రీనివాస్ దీక్షలో పాల్గొన్న నాయకులకు నిమ్మరసం, కొబ్బరినీళ్లు అందించి దీక్షను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ అధ్యక్షుడు బోనగిరి ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు ఏనుగుల లింగయ్య, అసెంబ్లీ ఇంచార్జి కుమ్మరి సంపత్, మహిళ జిల్లా కోకన్వీనర్ బామండ్ల ప్రమీల, ఉపాధ్యక్షుడు మాతంగి మల్లయ్య, కార్యదర్శి ఏగోళ్ల వెంకన్నగౌడ్, మండల ఉపాధ్యాక్షుడు అరెల్లి రాజు, ఊటూర్ సెక్టార్ అధ్యక్షుడు కొమ్మగల్ల సాయి కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎల్కపెల్లి రమాకాంత్, కొండపల్కల సెక్టార్ అధ్యక్షుడు భానుచందర్, తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు గుర్రం సత్యనారాయణపద్మశాలి, బెజ్జంకి మండల అధ్యక్షుడు మాతంగి తిరుపతి, గన్నేరువరం మండల అధ్యక్షుడు బామాండ్ల ఎల్లయ్య, మిట్టపల్లి రామచంద్రం, కాంపెల్లి నరేష్, కనుకుంట్ల స్వామి, గంట్యాల తరుపతి తదితరులు పాల్గొన్నారు.



# నిజానికి అసమర్థుడివే..

- కోట్ల రూపాయలు దుర్వినియోగం చేసావు
- మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్, కూరగాయల మార్కెట్ నీ పనితీరుకు నిదర్శనంగా ఉన్నాయి
- సొమారపుపై నిప్పులు చెరిగిన బిజెపి రాష్ట నాయకులు కౌశిక హరి



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండంలో రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి ఏమి సాధించావో ఒకసారి చూపించండని బిజెపి రాష్ట నాయకులు కౌశిక హరి మాజీ ఎమ్మెల్యే సొమారపు సత్యనారాయణ పని తీరును నిలదీశారు. గురువారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్లఓ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి బిజెపి రాష్ట నాయకులు కౌశిక హరి మాట్లాడారు. ఇటీవల రామగుండం బి థర్మల్ విద్యుత్ ప్లాంట్ గురించి వాస్తవాన్ని మాట్లాడితే నాపై అవాక్కులు, చవాక్కులు లేపిన మీరు మీ గురించి, మీ పని తనం గురించి ఎంత బాగుగా ఉందో పట్టణం నడిబొడ్డున దర్శనమిస్తుందని ఆయన సొమారపు సత్యనారాయణ పని తనం గురించి సెటైర్లు వేశారు. కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించిన మున్సిపల్ వాణిజ్య సముదాయం ఎంత పని తీరుగా ఉందనే విషయం ప్రస్తుతం మీ మేధావి తనానికి అద్దంలాగా పట్టణం నడిబొడ్డున సజీవంగా ఉందని కౌశిక హరి ఉదహరించారు. అలాగే మరో చారిత్రాత్మక కట్టడమైన కూరగాయల మార్కెట్ కూడా మీ గొప్ప తనానికి నిదర్శనంగా ఉందని ఆయన మరో ఉదాహరణ ఉద్ఘాటించారు. అలాగే మీరు రాజకీయంగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన కాలంలో కూడా ఎవరితోనూ సయోధ్యతతో లేరన్నారు. ఇక టిఆర్ఎస్ పార్టీలో కూడా తెలంగాణ ఉద్యమకారులు కోరుకంటి చందర్, జడ్పిటిసి కందుల సంధ్యారాణి, మున్సిపల్ కార్పొరేటర్ పాతపల్లి ఎల్లయ్య లాంటి సీనియర్ నాయకులు మాత్రమే కాకుండా మీరు ఎవరిని కూడా ఎదగనివ్వకుండా అణిచివేశారని సొమారపు సత్యనారాయణపై తీవ్రమైన విమర్శలు గుప్పించారు. ఇక ఇప్పుడు కొనసాగుతున్న బిజెపి పార్టీలో కూడా పార్టీ రాష్ట నాయకులు బండి సంజయ్, మరో అగ్ర నాయకులు వివేక్ వెంకటస్వామి లాంటి ప్రముఖులపై కూడా విమర్శలు చేయడం, ఇష్టమైన విధంగా ఆరోపణలు చేయడం, ఎవరినైనా దూషించడం, సొమారపు సత్యనారాయణకు పరిపాటి అయిపోయిందని కౌశిక హరి నిర్మొహమాటంగా విమర్శలు చేశారు. దేశంలో ఒక క్రమశిక్షణ గల రాజకీయ పార్టీగా మేము ఇంత కాలం సహనంతో ఉన్నామని ఆయన అన్నారు. ఇప్పటికీ మేము పార్టీలో ఉన్న సీనియర్ నాయకుడివని గౌరవం ఇస్తూ వచ్చామని చెప్పారు. ఇంకా అనేక సమస్యలు ఆయన ప్రస్తావించారు. ఈ విలేకరుల సమావేశంలో భాజాపా నాయకులు సుల్వ లక్ష్మినర్సయ్య, మహావాది రామన్న, గోగుల రవీందర్ రెడ్డి, మూకిరి రాజు, కల్యాణ్, శశి కుమార్, రాజు తదితరులున్నారు.

# భూ పోరాటానికి మద్ధతుగా నిలిచిన కాంగ్రెస్

- పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని: జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు



**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఎన్టీపీసీ పికె రామయ్య కాలనీలో గల ఇందిరమ్మ కాలనీలోని సిపిఎం చేపడుతున్న భూ పోరాటానికి కాంగ్రెస్ పార్టీ మద్ధతుగా నిలిచింది. ఈ మేరకు పోరాట శిబిరానికి బుధవారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చేరుకొని వారి పోరాటానికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూములను గుర్తించి వెంటనే పేదలకు ఇళ్ల స్థలాల కింద ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో పేదలకు ఇండ్లు లేని వారికి ఇండ్ల ఇప్పించడం జరిగిందని అన్నారు. సింగరేణి స్థలాల్లో నివసిస్తున్న కార్మికులకు పట్టాలు ఇప్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీతేనని అన్నారు. సమస్యపై తహాశీల్దార్, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పేదలకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ సారి ఎన్నికల్లో తనకు మద్ధతుగా నిలిచి ఒక్కసారి అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులున్నారు.



# కాళేశ్వరం జలాలతో పంటలు సస్యశ్యామలం

**- మండుటెండల్లో మత్తడి దూకుతున్న పటేల్ చెరువు - ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన రైతులు గ్రామస్తులు**

**తంగళపల్లి, ప్రభాతవార్త :** కాళేశ్వరం జలాలతో పంటలు సస్యశ్యామలం అవుతున్నాయని మండుటెండల్లో సైతం తంగళపల్లి మండలంలోని జిల్లెల్ల గ్రామ పటేల్ చెరువు మత్తడి దూకి కింద ఉన్న పలు గ్రామాలకు నీళ్లు వెళ్తున్న సందర్భంగా సీఎం కేసీఆర్, మంత్రి కేటిఆర్‌ల చిత్రపటాలకు గురువారం సర్పంచ్ మాట్ల మధు ఆధ్వర్యంలో గ్రామస్తులు, రైతులు పటేల్ చెరువు దగ్గర పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మధు, రైతులు మాట్లాడుతూ కాళేశ్వరం జలాలతో నిండు ఎండాకాలంలో కూడా చెరువులు మత్తడి దూకడం గతంలో ఎప్పుడూ చూడలేదని అన్నారు. ఇదంతా ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లు రైతుల కోసం తీసుకున్న గొప్ప నిర్ణయం అన్నారు. పంటలకు నీరు అందని తరుణంలో చెరువులు మత్తడి దూకి పంటలకు నీళ్లు అందించడం ఆనందదాయకమన్నారు. రైతు పక్షపాతి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతుభీమా వంటి పథకాలు ప్రవేశపెట్టిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. రైతులు, ప్రజలందరూ బిఆర్ఎస్ ప్రభుత్వానికి వెన్నుదన్నుగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్ల మధు, ఉపసర్పంచ్ సతీష్‌రెడ్డి, ఎంపిటిసి వెంకట్రావు, ఫ్యాక్స్ చైర్మన్ కోడూరు భాస్కర్, ఫ్యాక్స్ డైరెక్టర్లు పబ్బతి విజయేందర్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి కన్వీనర్ రాజురెడ్డి, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అబ్బాడి తిరుపతిరెడ్డి, నాయకులు మాట్ల శంకర్, సతీష్‌గౌడ్, ప్రమోద్‌రెడ్డి, పూర్ణ, రషీద్, అఫ్రోజ్, కొత్తపెల్లి శ్రీనివాస్, మల్లేశం, బాగయ్య, మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం

**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం మల్యాల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మండల స్థాయి టాలెంట్ టెస్ట్‌లో ప్రథమ, తృతీయ స్థానాలు లభించగా గురువారం పాఠశాలలో సర్పంచ్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. టిపిటిఎఫ ఆధ్వర్యంలో జరిగిన మండల స్థాయి 5వ తరగతి విద్యార్థుల టాలెంట్ టెస్టులో మల్యాల పాఠశాల నుండి పాల్గొన్న ఇద్దరు విద్యార్థులు ప్రథమ స్థానం, తృతీయ స్థానం పొందారు. గ్రామ సర్పంచ్ గట్టు లక్ష్మీనారాయణ విద్యాకమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి బాబు విద్యార్థులను సన్మానించి నగదు బహుమతి అందించారు. మండల టాపర్‌గా నిలిచిన మల్లారపు రాంచరణ్, మూడవ స్థానం పొందిన అర్షం మౌన్యశ్రీలను శాలువాతో సన్మానించి రైటింగ్ ప్యాడ్స్, డిక్షనరీలు, పెన్నులతో పాటు ఒక్కొక్కరికి 316 రూపాయల నగదును బహుమతిగా అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గడప రఘుపతిరావు మాట్లాడుతూ విద్యార్థులందరూ శ్రద్ధతో చదివి జిల్లా స్థాయిలో కూడా రాణించాలన్నారు. గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు చిన ్ననాటి నుండే పోటీ పరీక్షలు రాసే విధానం తెలుసుకుంటూ ఇలాంటి పోటీలలో పాల్గొంటూ బహుమతులు గెలుచుకోవడం శుభపరిణామమ న్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుణుకుల శ్రీనివాస్, మానస, అంగన్వాడీ ఉపాధ్యాయులు జ్యోతి, అనిత విద్యార్థులు పాల్గొన్నారు.



# చందుర్తిలో కాంగ్రెస్ పార్టీ నాయకుల నిరసన

**చందుర్తి, ప్రభాతవార్త :** ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీకి సూరత్ కోర్టు పరువు నష్టం కేసులో జైలు శిక్ష విధించడాన్ని నిరసిస్తూ చందుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాంధీ విగ్రహం ముందు శాంతియుత నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జడ్పిటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి మాట్లాడుతూ రాహుల్‌గాంధీపైన రాజకీయ దురుద్దేశంతో చేసినటువంటి చర్య కాబట్టి చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన గాంధీ విగ్రహం వద్ద శాంతియుతంగా బిజెపి ప్రభుత్వంపైన నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పార్టీగా ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్నటువంటి కార్యక్రమాలు ఏవైనా ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్నప్పుడు వాటిని తప్పకుండా విమర్శించేటువంటి హక్కు రాజ్యాంగం కల్పించిన విషయాన్ని పెద్దలందరూ కూడా గ్రహించవలసిన అవసరం ఉందన్నారు. మీరు కూడా అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీపై లేనిపోని అబద్దాలు ఎన్నో చెప్పి ప్రజలను మైమరిపించి అధికారంలోకి రావడం జరిగిందని మీలాగా మేము కేసులు పెట్టుకుంటూ పోవాలి అనుకుంటే ఎన్నో కేసులు పెట్టే అవకాశం కూడా మా కాంగ్రెస్ పార్టీకి ఉండేదన్నారు. ఈ రకంగా ప్రతి దానికి కూడా మీరు రాజకీయంగానే సమాధానం చెప్పాలి కానీ ఈ రకంగా చట్టాలను వాడుకొని మాపై కక్షసాధింపు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ పక్షాన ఖండిస్తున్నామన్నారు. 2014లో సిలిండర్ ధర 400 చిల్ల ఉండి 1100 అయింది ఒకవేళ అప్పుడున్న రేటు 400 ఇప్పుడు 1100 మీ విమర్శిస్తే అది కూడా పరువు నష్టం కిందికి వస్తుందా? అదే విధంగా మోడీ ఏదైనా మొన్నటికి మొన్న ఆదానికి సంబంధిచిన కంపెనీలకు సంబంధించిన ఎన్నో అప్పులను మాఫీ చేయడం జరిగింది. పెద్దలుగా మీరే ఇలాంటి దుశ్చర్యలకు పాటుపడడం మేధావి వర్గం కూడా అందరూ కూడా ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి ప్రజలందరూ కలిసి ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస పార్టీ నాయకులు పులి సత్యం, గొట్టె ప్రభాకర్, సంతపూరి బాలు, వెంకటేశం, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



# మర్రిపల్లి ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన రాష్ట్ర పరిశీలన కమిటీ సభ్యులు

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ మండలం మర్రిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను రాష్ట్ర పరిశీలన కమిటీ సభ్యులు గురువారం సందర్శించారు. పాఠశాల పనితీరు, పదవ తరగతి పిల్లల రీడింగ్ క్లాసులు, వేకప్ కాల్స్, విద్యార్థుల కేటగిరీల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పదవ తరగతి ఫలితాలను విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రేగుల శ్రీనివాస్, ఉన్నారు.



## స్వచ్ఛ భారత్ మిషన్ ట్రైనింగ్ కార్యక్రమ నిర్వహణ



**ముస్తాబాద్, ప్రభాతవార్త :** మండల పరిషత్ కార్యాలయంలో రాజన్న సిరిసిల్ల జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్(గ్రామీణ) ఆధ్వర్యంలో ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ జనగామ శరత్‌రావు మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మిషన్ ఫస్ట్ ఫేస్‌లో భాగంగా మండలంలో నిర్వహించిన కార్యక్రమాలలో ప్రతి గ్రామంలో పరిశుభ్రతకు ప్రాధాన్యతను ఇచ్చే విధంగా ప్రజలను సమాయాత్తం చేసి గ్రామాల్లో తడిచెత్త, పొడి చెత్త రోజువారీగా వాడుకున్న నీరు, బ్లాక్ వాటర్, పరిశుభ్రమైన రోడ్లు, డ్రైనేజీలు, సానిటైజేషన్, తదితర విభాగాల్లో సాధించిన ప్రగతి వల్లనే నూతనంగా ఏర్పడిన జిల్లాకు అవార్డు వచ్చిందని అన్నారు. అయినను ఇది నిరంతర ప్రక్రియ కాబట్టి సెకండ్ ఫేస్‌లో ఏ విధంగా ముందుకు వెళ్లాలి ప్రజలతో మమేకమై స్వచ్ఛ్ భారత్ కార్యక్రమాన్ని ఇంకా ఎలా ముందుకు తీసుకువెళ్ళాలనే క్రమంలో సూచనలు చేయడానికి ఎస్బీఎం ఆధ్వర్యంలో ఈ మూడు రోజుల ట్రైనింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని అధికారులు, ప్రజాప్రతినిధులు అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బీఎం(జి) కార్యక్రమ నిర్వాహకులు సురేశ్ బృందం, జడ్పీటీసీ గుండం నర్సయ్య, రైతుబంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్‌రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఎంపిడివో రమాదేవి, మండల పలు విభాగాల అధికారులు, సర్పంచ్‌లు, కార్యదర్శులు, మహిళా సమాఖ్య విభాగం తదితరులు పాల్గొన్నారు.

## వామ్మో.. తంగళపల్లా..

**- మండలానికి రావడానికి జంకుతున్న అధికారులు**

**- సమన్వయలోపమే ప్రజలకు శాపమా**

**తంగళపల్లి, ప్రభాతవార్త :**



నూతన జిల్లాల ఏర్పాటులో భాగంగా తంగళపల్లి మండలంగా ఏర్పడింది. జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న తంగళపల్లిలో మాత్రం మండల ప్రజాప్రతినిధుల, అధికారుల సమన్వయలోపం ప్రజలకు శాపంగా మారింది. దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించడు అన్న సందంగా మండల అభివృద్ధి కోసం మంత్రి కేటిఆర్ కోట్ల నిధులు మంజూరు చేసినా అధికారులు, ప్రజాప్రతినిధుల తీరు బాగా లేక మండలం అభివృద్ధిలో వెనుకడుగు వేసింది. గతంలో పనిచేసిన ఎంపివోలపై అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లు, ఆరోపణలతో బదిలీలు కావడం జరిగింది. కాగా ఈ క్రమంలో గత మూడు నెలల క్రితం ఎంపివోగా పనిచేసిన వెంకటేశ్వర్లు తీవ్ర ఆరోపణలతో సస్పెన్షన్‌కు గురికావడం జరిగింది. ఈ క్రమంలో అప్పటి నుండి ఎంపివో కొలువు మండలంలో ఖాళీగానే ఉంది. ఆ కొలువులోకి పనిచేయడానికి అధికారులు రావడానికి జంకుతున్నారు. దీంతో మండలంలో ఎంపివో లేకపోవడంతో మండల పరిధిలోని గ్రామ పంచాయతీలలో పర్యవేక్షణ లోపించింది. ఇంటి పర్మిషన్లతో పాటు పంచాయతీ కార్యదర్శులు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు చొరవ తీసుకొని మండలానికి ఎంపివోను నియమించి మండల ప్రజల బాధలను సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

# స్వచ్ఛభారత్‌కు ప్రజా ప్రతినిధులు సహకరించాలి

**- జిల్లా అడిషనల్ ఎపిడి సత్యనారాయణ**

<u>ముత్తారం, ప్రభాతవార్త.</u>



ముత్తారం మండలంలో స్వచ్ఛభారత్ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు సహకరించాలని జిల్లా అడిషనల్ ఎపిడి సత్యనారాయణ కోరారు.

గురువారం మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్ అధ్యక్షతన స్వచ్ఛ భారత్ మిషన్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమాన్ని చేపడుతుందని, స్వచ్ఛతే ప్రధాన లక్ష్యంగా జరుగుతున్న ఈ కార్యక్రమంపై ప్రజాప్రతినిధులు ప్రజలకు అవగాహన కల్పిస్తూ కార్యక్రమాన్ని కొనసాగించాలని కోరారు. గ్రామాల్లో మరుగుదొడ్ల వాడకంపై అవగాహన కల్పించారు. గ్రామంలో చెత్తా చెదారం వినియోగం, డ్రైనేజీల నిర్వహణ, నీటి వినియోగం తదితర అంశాలపై సర్పంచ్‌లకు, ఎంపిటిసిలకు, ప్రజాప్రతినిధులకు, సంబంధిత శాఖల అధికారులకు అవగాహన కల్పించారు. నేటి నుంచి మూడు రోజుల పాటు కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ముత్తారం మండలాన్ని స్వచ్ఛభారత్‌లో మొదటి స్థానంలో ఉంచేలా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో స్వచ్ఛ భారత్ మిషన్ కో ఆర్డినేటర్ రాఘవులు, రేణుక, ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్, ఎంపీవో బైరి వేణు మాదవ్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దేశానికి పట్టిన శని భారతీయ జనతా పార్టీ

**- బిఆర్ఎస్ జిల్లా ఇన్‌ఛార్జి, టిఎస్ఎంఎస్ఐడిసి చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్**

<u>గోదావరిఖని, ప్రభాతవార్త.</u>



దేశానికి పట్టిన శని భారతీయ జనతా పార్టీ అని బిఆర్ఎస్ జిల్లా ఇన్‌ఛార్జి, టిఎస్ఎంఎస్ఐడిసి చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అన్నారు. గోదావరిఖని మార్కండేయకాలనీలోని లక్ష్మి ఫంక్షన్ హాల్‌లో గురువారం బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముందుగా స్థానిక స్వాతంత్ర చౌక్ నుంచి ఫంక్షన్ హాల్ వరకు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. దారిలో ప్రజలు, కార్యకర్తలు ర్యాలీకి మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎ ర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడారు. దేశ హితం కోసం సిఎం కెసిఆర్ టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చారని అన్నారు. దేశంలో 60లక్షల సభ్యత్వం కలిగిన ఏకైక పార్టీ బిఆర్ఎస్ అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి పునాదులు, పట్టుకొమ్మలు కార్యకర్తలేనని అన్నారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ దేశ రాజకీయాల్లో రాణిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## దేశంలో ఎక్కడ లేనట్లుగా తెలంగాణ సంక్షేమ పథకాలు

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

దేశంలో ఎక్కడ లేనట్లుగా సిఎం కెసిఆర్ తెలంగాణలో సంక్షేమ పథకాలను అమలు పరుస్తున్నారని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. తెలంగాణ ప్రజలందరి సంక్షేమాన్ని సిఎం కెసిఆర్ ఆకాంక్షిస్తున్నారని, రాష్ట్రంలో సిఎం కెసిఆర్ సంక్షేమ పథకం అందని గడప లేదని అన్నారు. రామగుండంలో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేసి ప్రజల చిరకాల స్వప్నాన్ని నెరవేర్చిన ఘనత కూడా ముఖ్యమంత్రి కెసిఆర్‌దేనని అన్నారు. కేవలం ఎన్నికలు వచ్చినప్పుడు ఇక్కడ బిజెపి, కాంగ్రెస్ నాయకులు ప్రజల్లోకి వస్తారని, కానీ తాను ఎల్లప్పుడూ ప్రజల్లోనే ఉంటానని అన్నారు. కరోనా సమయంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ, కాంగ్రెస్ నేత మక్కాన్‌సింగ్ ప్రజలను పట్టించుకోలేదని, కానీ ప్రజలను తాను కరోనా సమయంలో నిత్యం ప్రజల్లో ఉంటూ వారిని కాపాడుకుంటూ వచ్చానని అన్నారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి మూల విజాయరెడ్డి, కార్పొరేటర్లు దాతు శ్రీనివాస్, అడ్డాల గట్టయ్య, కల్వచర్ల క్రిష్ణవేణి భూమయ్య, కో ఆప్షన్ సభ్యులు ఎండి.రఫీక్, లక్ష్మినగర్ పట్టణ కమిటీ అధ్యక్షులు నూతి తిరుపతి, నాయకులు పాల్గొన్నారు.

# తవ్వారు... వదిలేశారు

**- పత్తాలేని గుత్తేదారు, పట్టించుకోని అధికారులు, అవస్థలు పడుతున్న గ్రామస్థులు**

**- ఓడేడులో మిషన్ భగీరథ కందకం దుస్థితి**

<u>ముత్తారం, ప్రభాతవార్త.</u>

ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో గత వారం రోజుల క్రితం మిషన్ భగీరథ పైప్‌లైన్ నిర్మాణం కోసం గుత్తేదారు కందకాలు తవ్వి వదిలేశాడు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛమైన నీరు అందించాలనే సంకల్పంతో చేపట్టిన మిషన్ భగీరథ పైప్‌లైన్ల నిర్మాణం ఓడేడు గ్రామంలో అస్తవ్య స్తంగా తయారయ్యింది. గత వారం రోజుల క్రితం కందకాలు తవ్వి వదిలి వేయడంతో నాలుగు రోజులుగా కురు స్తున్న వర్షాలకు ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలోని పలు వీధుల్లో కందకాలు తవ్వగా ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావాలంటే నానా ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుత్తేదారుకు, సంబంధిత అధికారులకు తాము



ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి మిషన్ భగీరథ పనులు పూర్తి చేయాలని కోరుతున్నారు

# అకాల వర్షానికి ఇంటి పైకప్పు కూలి వ్యక్తికి తీవ్ర గాయాలు

<u>ముత్తారం, ప్రభాతవార్త.</u>



ముత్తారం మండల కేంద్రంలోని 3వ వార్డులో నివాస ముంటున్న కల్లూరి మల్లయ్య కుమారుడు కల్లూరి రమేష్ బుధవారం కురిసిన వడగళ్ల వానకు ఇంటి పైకప్పు రేకులు లేచిపోవడంతో అతని తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఇంటి పైకప్పులు చేసే క్రమంలో అతను ఇంట్లో ఉండటం వల్ల తలకు తీవ్ర గాయాలు అయినట్లు తెలిపారు. ప్రభుత్వ పరంగా ఆదుకొని, ఆర్థిక సహాయం అందించాలని బాధితుడు కోరుతున్నాడు.

# ఏప్రిల్ 9 వరకు బస్తీబాట-పల్లెబాట పొడగింపు

<u>గోదావరిఖని, ప్రభాతవార్త.</u>

రామగుండంలో చేపడుతున్న బస్తీ బాట పల్లె బాట కార్యక్రమాన్ని ఏప్రిల్ 9 ఆదివారం వరకు మరో 15 రోజులు పొడగిస్తున్నట్లు తెలంగాణ లేబర్ పార్టీ అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే అభ్యర్థి గొర్రె రమేష్ తెలిపారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలో ఇప్పటికే 40 డివిజన్లలో బస్తీ బాట పల్లె బాట కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి అనేక సమస్యలను తెలుసుకున్నామని తెలిపారు. పూర్తి స్థాయిలో డివిజన్లలో పర్యటించనందున మరో 15 రోజుల పాటు కార్యక్రమాన్ని పొడగిస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 9న గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ముగింపు సభ చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా తమ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని, రానున్న ఎన్నికల్లో తనను ఆదరించి, ఆశీర్వదించాలని కోరారు. టిఎస్‌పిఎస్‌సి లీకేజీ విషయంలో మంత్రి కెటిఆర్‌పై కూడా ఆరోపణలు వస్తున్నాయని, ఆయనపై కూడా విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు గాజుల రమేష్, జక్కం కవిత, పొన్నం రజిత, జి.అఖిల వర్మ, కొయ్యడ శివరాంలు పాల్గొన్నారు.




# సింగరేణి ఆర్జీ I జిఎంకు సివిల్ కాంట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం

<u>గోదావరిఖని, ప్రభాతవార్త.</u>

సింగరేణి ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ ఈ నెల చివరన పదవీ విరమణ పొందనున్న నేపథ్యంలో ఏరియా సివిల్ కాంట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఇల్లందు గెస్ట్‌హైస్‌లో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిఎం కల్వల నారాయణకు కాంట్రాక్టర్ అసోసియేషన్ నాయకులు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి సన్మానం చేశారు. కార్యక్రమంలో ఆర్జీ 1 సివిల్ కాంట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు టి.రాజలింగు, ఎ.రాంరెడ్డి, అంకాల రాజమొగిలి, మొండయ్య, కొల్లూరి శ్రీనివాస్, సిహెచ్.స్వామి, కె.భద్రయ్య, చింతల సతీష్, ఆర్.రవీందర్ రెడ్డి, సిహెచ్.తిరుపతి, కొల్లూరి విజయేందర్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూం ఇండ్ల ప్రక్రియ అంతా ఫేక్

**- వైఎస్ఆర్ టిపి రామగుండం ఇన్‌ఛార్జి జిమ్మిబాబు**

<u>గోదావరిఖని, ప్రభాతవార్త.</u>



రామగుండంలో డబుల్ బెడ్ రూం ఇండ్ల ప్రక్రియ అంతా ఫేక్ అని, కేవలం ఎన్నికల నేపథ్యంలో ప్రజలను స్థానిక ఎమ్మెల్యే మోసం చేస్తున్నారని వైఎస్ఆర్‌టిపి రామగుండం ఇన్‌ఛార్జి జిమ్మిబాబు అన్నారు. గతంలో డ్రా ద్వారా 160 మందిని ఎంపిక చేసి వారికి ఇంత వరకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించలేదని, ఇప్పుడేమో దాన్ని రద్దు చేస్తూ, మళ్లీ కొత్తగా డ్రా తీసి పాత లబ్ధిదారులకు అన్యాయం చేశారని ఆరోపించారు. గత లబ్ధిదారులకు అన్యాయం చేయకుండా మొదటగా వారికి ప్రాధాన్యత కల్పించి ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేకపోతే లబ్ధిదారులతో కలిసి ఎంతటి ఆందోళనలైనా చేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

# పంటలను పరిశీలించిన అధికారులు

<u>ముత్తారం, ప్రభాతవార్త.</u>



ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో వ్యవసాయాధికారులు గురువారం పంటలను పరిశీలించారు. బుధవారం కురిసిన వడగళ్ల వానకు నష్టపోయిన వరి, అరటి పంటలను పరిశీలించారు. అలాగే పారుపల్లి గ్రామంలో నాగినేని వెంకట్రావ్ ఐదు ఎకరాల మామిడి తోట వడగళ్ల వానకు దెబ్బ తినగా, పరిశీలించారు. మండల వ్యాప్తంగా 36 ఎకరాల మామిడి పంట, 20 ఎకరాల అరటి పంట నష్టపోయినట్లు అంఛనా వేశారు. నష్టపోయిన పంటలనను పరిశీలించి, ఉన్నతాధికారులకు నివేదికలు పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుంగాని సమ్మయ్య యాదవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, ఎఓ చిందం శ్రీకాంత్, ఎఈవో మౌనిక, హార్టికల్చర్ అధికారి శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న అరెస్ట్ అప్రజాస్వామికం

<u>కోనరావుపేట,ప్రభాతవార్త</u>

ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతున్న తీన్మార్ మల్లన్నను అక్రమంగా అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఫిరోజ్ పాషా అన్నారు.గురువారం కోనరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. క్యూ న్యూస్ పై దాడి చేసి, అందులో పని చేసే సిబ్బందిని, ఉద్యోగులను పోలీసులు భయభ్రాంతులకు గురిచేయడం సరికాదన్నారు. అదేవిధంగా ప్రజలకు వ్యతిరేకంగా పాలనను సాగిస్తున్న కేసీఆర్‌తో పాటు వారి కుటుంబ సభ్యుల పై కథనాలు ప్రచురించడంతో కక్షపెంచుకోని ఇలాంటి దాడులకు పాల్పడడం సరికాదన్నారు. తీర్మార్ మల్లన్న అక్రమంగా అరెస్ట్‌ను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, బేషరత్‌గా మల్లన్న విడిచిపెట్టాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు గోపాల్,శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్‌లో బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**
మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు సుడిది నవీన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో జరిగిన టిఎస్‌పిఎస్‌సి గ్రూప్ 1 పేపర్ లీకేజీ వ్యవహారంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు. అనంతరం నవీన్ మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో పరీక్షలు సక్రమంగ్గ నిర్వహించే పరిస్థితిలో లేదని తెలంగాణలో ప్రస్తుతం సుమారు 30 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. ఈ విషయంలో బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ నిరుద్యోగులకు అండగా నిలిచి ఆమరణ నిరాహార దీక్ష చేశారని గుర్తు చేశారు. టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ జనార్ధన్‌రెడ్డి నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు జోగెల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొండ వెంకటేష్, కార్యదర్శి నరేందర్, కోశాధికారి



హరిబాబు, ఈసీ మెంబర్లు రవి, నల్ల సంతోష్, ప్రదీప్, పట్టణ అధ్యక్షుడు సుంచు అరుణ్, పులి అనిల్, కుమార్, సాయి కుమార్, మహిపాల్, రాజు, వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మహాజన సభ




**- సహకార సంఘం అభివృద్ధికి ప్రతిఒక్కరూ తోడ్పాటునందించాలి - ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్**

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
సిరిసిల్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మహాజన సభను గురువారం ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాజన సభలో మండల ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ బండి దేవదాసు మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా రైతులకు రుణాలు, ఎరువులను అందివ్వడం జరిగిందని పేర్కొన్నారు. 2021-22 ఆడిట్ లెక్కలు పూర్తి చేయబడి 1.35 లక్షలు సంఘం లాభాల్లోకి వచ్చిందని తెలిపారు. తంగళపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ స్థలం 20 గుంటలు సంఘం కార్యాలయానికి, గోదాముల నిర్మాణానికి కేటాయించిన మంత్రి కేటిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సహకార సంఘం అభివృద్ధికి ప్రతిఒక్కరూ తోడ్పాటును అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణా రెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్లు మిరాల భాస్కర్ యాదవ్, సత్తు వెంకట్ రెడ్డి, బండి దేవేందర్ యాదవ్, బైరి ప్రభాకర్, ప్రమీల, పర్శరాములు, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

**- ఎంపీపీ పడగల మానస**



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండల కేంద్రంలో బిఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బండి జగన్ ఆధ్వర్యంలో 10 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గురువారం ఎంపీపీ పడగల మానస చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎంతో మంది పేదలు ప్రాణాలు కాపాడుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పడగల మానస రాజు, సర్పంచ్ అంకారపు అనిత రవీందర్, ఎంపిటిసి కోడి అంతయ్య, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు గజబీంకార్ రాజన్న, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణరెడ్డి, మహిళా బిసి సెల్ అధ్యక్షురాలు కోడం సంధ్యారాణి, జాగృతి మండల అధ్యక్షులు కందుకూరు రామాగౌడ్, మైనారిటీ నాయకులు ఎండీ హమీద్, రైతు సెల్ అధ్యక్షులు రామ్‌రెడ్డి, బిఆర్‌ఎస్ యూత్ గ్రామశాఖ అధ్యక్షులు ఎగుర్ల కనకరాజు, బిఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి నులుగొండ శ్రీనివాస్, మండల యూత్ నాయకులు నేరెళ్ల అనిల్‌గౌడ్, ఒగ్గు లింగం, అంకారపు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యానికి పోషకాహారం అవసరం

**- ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శంకరమ్మ**



**చందుర్తి, ప్రభాతవార్త :**
సంపూర్ణ ఆరోగ్యానికి పోషకాహారం ఎంతో అవసరమని, పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శంకరమ్మ అన్నారు. చందుర్తి మండలం రామన్నపేట, తిమ్మాపూర్ గ్రామాల్లో గురువారం పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు మంచి పోషకాహారాన్ని తీసుకోవాలన్నారు. మిల్లెట్ ఫుడ్ ఆవశ్యకతను గర్భవతులకు, బాలింతలకు వివరించారు. సహజంగా దొరికే రాగులు, కొర్రలు, జొన్నలు, సజ్జలలో లభించే విటమిన్స్ మినరల్స్ తల్లులకు, ఎదిగే పిల్లలకు ఆరోగ్యానికి ఎంతో శ్రేష్ఠమని ఇవి తప్పకుండా ప్రతి మహిళ తీసుకోవాలన్నారు. పిల్లలు కూడా ప్రతిరోజు మిల్లెట్ ఫుడ్ లడ్డూ తినిపించాలన్నారు. ఈ సందర్భంగా పోషణ పక్వాడ్‌లపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట సర్పంచ్ దుమ్ము అంజయ్య, అంగన్వాడీ ఉపాధ్యాయులు మంజుల, గంగాజల మహిళలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో విద్యుత్ సిబ్బంది తనిఖీలు



**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి రుద్రంగి మండలాల్లో గురువారం విద్యుత్ సిబ్బంది తనిఖీలు చేపట్టారు. సిరిసిల్ల సెస్ పరిధిలో 250 మంది సిబ్బందితో ఏకకాలంలో దాడులు నిర్వహించారు. చందుర్తి మండలంలో 20 గ్రామాలతో పాటు రుద్రంగి మండలంలో దాడులు నిర్వహించారు. విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న 50 మందికి జరిమానాలు విధించినట్లు సెస్ అధికారులు తెలిపారు. గతంలో చందుర్తి సెస్ డైరెక్టర్‌గా అల్లాడి రమేష్ పనిచేయగా ఆయన హయాంలో ఏమైనా అవినీతి అక్రమాలు జరిగాయా అనే ఉద్దేశంతోనే ఏకకాలంలో దాడులు నిర్వహించినట్లు తెలిసింది.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**రుద్రంగి, ప్రభాతవార్త :**
రుద్రంగి మండలం రూప్లనాయక్ తండాలో మంత్రి ప్రశాంత్‌రెడ్డి సహకారంతో రూప్ల తండా నుండి జోద్య నాయక్ తండా లింకు రోడ్డు కు రూ.23.50 లక్షలతో మంజూరైన సీసీ రోడ్డు పనులను గురువారం ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామశాఖ అధ్యక్షులు భూక్య చందర్, నాయకులు భూమా నాయక్, చైర్మన్ తిరుపతి, నాయకులు పాల్గొన్నారు.

## రెండో విడత కంటి వెలుగును ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్



**వేములవాడ, ప్రభాతవార్త :**
వేములవాడ పట్టణంలోని 4వ వార్డులో ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు స్థానిక వార్డు కౌన్సిలర్ మారం కుమార్‌తో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. ఎమ్మెల్యే రమేష్‌బాబు సూచనలతో పట్టణంలో ఏర్పాటు చేసుకున్న పలు సెంటర్లలో పట్టణంలోని దాదాపు 16 వార్డులలో 18 సంవత్సరాలు నిండిన 12910 మందికి కంటి పరీక్షలు చేయడం జరిగిందన్నారు. అవసరమైన 2818 మందికి కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగిందని మిగతా వార్డులలో ప్రతిఒక్క వార్డులో 5 రోజుల పాటు కంటి వెలుగు కేంద్రం ఉంటుందని, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య, మున్సిపల్ సిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో భాష, గణిత సామర్థ్యాలను పెంపొందించాలి



**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను తొలిమెట్టు నిర్వహణ కార్యక్రమం రాష్ట్ర పరిశీలకులు పెరుమాళ్ళ శ్రీనివాస్ బృందం గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల విద్యార్థుల హాజరు తరగతి వారీగా బోధన, వ్యక్తిగతంగా విద్యార్థుల పఠన, రాత సామర్థ్యాలను, మూల్యాం కనం గ్రేడ్ల వారీగా విద్యార్థుల పురోగతిపై ప్రత్యక్షంగా విద్యార్థు లను పరిశీలన చేశారు. ఈ సందర్భ ంగా రాష్ట్ర పరిశీలకులు పెరు మాండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు అభ్యసన స్థాయి మెరుగుపడిందని, విద్యార్థులు దారాళంగా చదువుతూ ప్రగతి సాధిస్తున్నారని, ఉపాధ్యాయుల సోపానాల ప్రకారం మరియు బోధ నాభ్యాసన సామాగ్రి ఉపయోగిస్తూ పాఠ్య ప్రణాళికాబద్ధంగా బోధన చేస్తున్నారని, ఇంకా ఒకటవ, రెండవ తరగతిలోని విద్యార్థులు ధ్వని గుర్తింపు, అక్షర గుర్తింపు అదనపు కృత్యాలు నిర్వహించ డానికి కృషి చేయాలని, విద్యార్థులు మాతృభాష, ఆంగ్లంలో చదవడం, రాయడం, పదజాల అభివృద్ధి గణితంలో చతుర్విధ ప్రక్రియల పట్ల అవగాహన కల్పిస్తూ , భాష, గణిత సామర్థ్యాలపై విద్యార్థులు పట్టు సాధించే విధంగా విద్యార్థులు భాషా, గణిత సామర్థ్యాల సంపూర్ణ సాధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వికుర్తి లక్ష్మీనారాయణ, రొండి చంద్రకళ, ఉపాధ్యాయులు నరేష్, ముఖేష్, రవి, మమత, స్వప్న పాల్గొన్నారు.

# ఈనెల 26న జరిగే సిపిఎం ప్రజా చైతన్య యాత్ర జయప్రదం చేయండి



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 26న కరీంనగర్ జిల్లాలో జరిగే సిపిఎం ప్రజా చైతన్య యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం జోన్ కార్యదర్శి శీలం అశోక్ అన్నారు. గురువారం జమ్మికుంట బస్టాండ్‌లో సిపిఎం జమ్మికుంట జోన్ కమిటి ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ చేసి నగరంలోని ప్రయాణ ప్రాంగణం, గాంధీ చౌక్ లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బిజెపి దేశభక్తులమని ప్రగల్భాభాలు పలుకుతూ భారతదేశంలో ఉన్న సంపదను దోచి ఆదాని, అంబానీలకు కట్టబెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 400 రూపాయలు ఉన్న గ్యాస్ ధరను ఈరోజు 1200 రూపాయలకు పెంచి ప్రజల పైన భారం వేస్తున్నారని, డిజీల్, పెట్రోల్ ధరలను జీఎస్టీ లోకి తేకుండా రోజురోజు పెంచుతూ పేద సామాన్య, మధ్య తరగతి ప్రజల పైన విపరీతమైన భారాలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలు తిరుగుతూ సిపిఎం జన చైతన్య యాత్ర ఈనెల 26వ తేదిన కరీంనగర్ చేరుకుంటుందని అన్నారు. ఈ యాత్రకు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. వీరయ్య నాయకత్వం వహిస్తారని, ప్రజలు, మేధావులు, కార్మిక సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ చేపట్టిన జన చైతన్య యాత్ర కరీంనగర్ కు ఈనెల 26న చేరుకుని మధ్యాహ్నం 12 గంటలకు తెలంగాణ చౌక్, గీతా భవన్ వద్ద సభ, అనంతరం రోడ్ షో గా వెళ్ళి, కోతిరాంపూర్ లోని అన్నమనేని గార్డెన్‌లో మధ్యాహ్నం 2 గంటలకు బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ కమిటి సభ్యులు కొప్పుల శంకర్, దండిగారి సతీష్, సిహెచ్ రాములు, నాయకులు కన్నం సదానందం, వడ్లూరి కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పక్షం కార్యక్రమాల్లో చిరుధాన్యాల ప్రదర్శనలు

**మల్యాల, ప్రభాత వార్త:**
బాలికలు, మహిళలలో రక్తహీనత సమస్యల నివారణతో పాటు సంపూర్ణ ఆరోగ్యానికి చిరుధాన్యాల వినియోగం వల్ల ఎంతో మేలు చేస్తాయని మల్యాల ఐసిడిఎస్ సిడిపివో నర్సింగ్ రాణి అన్నారు. గురువారం మల్యాల మండలంలో తాటిపల్లితో పాటు పలు గ్రామాలలో జరిగిన పోషణ పక్షం కార్యక్రమాలలో భాగంగా విద్యార్థులు, తల్లులతో అవాగహన కల్పించారు. ఈ సందర్భంగా సంపూర్ణ ఆరోగ్యం లక్ష్యంగా పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడంతో పాటు చిరుధాన్యాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, పలు రకాల చిరుధాన్యాల ప్రదర్శన కూడా నిర్వహించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసాలను నిర్వహించి, కిశోర బాలికలు వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పవిత్ర, రాజశ్రీతో పాటు అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘాట్ రోడ్డుపై నడిచే ప్యాసింజర్ ఆటోలు కండిషన్ కలిగి ఉండాలి

**మల్యాల, ప్రభాత వార్త:**
ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు దేవస్థానం ఘాట్ రోడ్డుపై ప్రయాణికులను చేరవేర్చే కొండగట్టులో గల ఆటో యూనియన్ పరిధిలో గల ఆటోలు, టాటా ఏసి వాహనాలు సరైన కండిషన్ తో పాటు వాటిని నడిపి డ్రైవర్లు లైసెన్స్‌తో పాటు వాహన ఫిట్‌నెస్ ఇన్సూరెన్స్ ఇతర పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని మల్యాల ఎస్ఐ మంద చిరంజీవి అన్నారు. గురువారం ఆయన కొండగట్టులో ఆటో యూనియన్ డ్రైవర్లు యజమాన్యంతో కలిసి వాహానాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు. ఘాట్ రోడ్డుపై నడిపే వాహానాలకు ఖచ్చితంగా వాహన కండిషన్‌తో పాటు డ్రైవర్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, పేపర్ ఫిట్‌నెస్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, ఇవి లేనివారు వారం రోజుల్లో తప్పనిసరిగా సమకూర్చుకోవాలన్నారు. తర్వాత మళ్ళీ తనిఖీలు నిర్వ హించి వాహన తనిఖీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## సిపిఎం జనచైతన్యయాత్ర బుక్‌లెట్‌ను అవిష్కరించిన జడ్పీ చైర్మన్

**మంథని రూరల్ – ప్రభాతవార్త**
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసగా సిపిఎం ఆధ్వర్య ంలో చేపట్టిన జనచైతన్య యాత్రకు సంబంధించిన బుక్‌లెట్‌ను జడ్పీచైర్మన్ పుట్ట మదు గురువారం అవిష్కరించారు. రైతు వ ్యతిరేక చట్టాలను అమలు చేయటం విద్యారంగాన్ని కాషాయికరణ చేయటం బొగ్గు, స్టీలు, విమానయానాన్ని, ఎల్ఐసి కార్పొరేట్ సంస్థలకు అప్పగించటం లాంటివి ప్రజలకు వివరించటానికి చేపట్టిన జనచైతన్య యాత్రను ప్రజలు విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, జడ్పీటీసీ తగరం సుమలతశంకర్‌లాల్, ఎంపిపి కొండ శంకర్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుమారస్వామి, మహేశ్వరి, జిల్లాకమిటీ సభ్యులు బూడిద గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడుగా కొక్కెర మల్లేష్ యాదవ్

**మల్యాల, ప్రభాత వార్త:**
జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులుగా మల్యాల మండలం మ్యాడంపల్లి గ్రామానికి చెందిన కొక్కెర మల్లేష్ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు కృష్ణయ్య ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ, జగిత్యాల జిల్లా అధ్యక్షులు రమేష్ సూచనల మేరకు యాదవ కులం అభివృద్ధి, చైతన్య కార్యక్రమాల అమలుతో పాటు అనేక సామాజిక బిసిల సంక్షేమం ఉద్యమం కార్యక్రమాలలో చురుకుగా భాగస్వాములైన కొక్కెర మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో మరింత బిసిల పూర్వ అభివృద్ధికి పాటుపడాలని, ఇందుకు గాను జిల్లా ఉపాధ్యక్షునిగా మల్లేష్ యాదవ్ నియమించి బాధ్యతలను అప్పగించినట్లు బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మి నారాయణ తెలిపారు. ఈ మేరకు గురువారం మల్లేష్ యాదవ్ కి నియామక పత్రాన్ని ఆయన అందజేశారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మౌన దీక్ష



**వేములవాడ, ప్రభాతవార్త :**
రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలు శిక్ష విధించిన నేపథ్యంలో గురువారం వేములవాడ పట్టణంలోని గాంధీ విగ్రహం ముందు జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఐదు గంటల వరకు మౌన దీక్ష చేపట్టారు. 2019 పార్లమెంట్ ఎన్నికల సభలో మోడీపై రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు రెండేళ్ల జైలు శిక్ష పడింది. ఈ నేపథ్యంలో బిజెపి వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్ నాయకులు మౌన దీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రం కాంగ్రెస్ పార్టీపై నాయకులపై కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. మోడీ నియంత పోకడలను ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముస్తాబాద్‌ను ప్లాస్టిక్ రహితంగా తీర్చదిద్దుతాం

**- ఎంపీపీ జనగామ శరత్‌రావు**



**ముస్తాబాద్, ప్రభాతవార్త :**
మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన స్వచ్ఛ భారత్ మిషన్ ట్రైనింగ్ కార్య క్రమంలో ఎంపీపీ జనగామ శరత్‌రావు మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత ముస్తాబాద్‌గా మన మండలాన్ని తీర్చిదిద్దుకోవాలని దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులకు అధికారులకు సూచించారు. ప్రజల్లో వ్యాపారస్తుల్లో అవగాహన కల్పిస్తూ ప్లాస్టిక్ నిషేధం దిశగా చర్యలు చేపట్టాలని అన్నారు. ముఖ్యంగా మేజర్ గ్రామపంచాయతీ ఈవో రాజును పిలిచి సత్వరమే ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి ప్లాస్టిక్ రహిత ముస్తాబాద్ పట్టణం కార్యక్రమాన్ని కఠినంగా అమలు చేయాలని ఈ రోజు నుండే వాణిజ్య, వ్యాపారస్తులకు నోటీసులు జారీ చేయాలని, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలు ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రతిఒక్కరూ చేయి చేయి కలిపితేనే ఈ ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించవచ్చని అందుకు మండల ప్రజలందరూ సహకరించాలని ఇందులో మహిళల పాత్ర కీలకం కావున గ్రామాల్లోని మహిళా సంఘం సీఏలు కృషి చేయాలని కోరారు.

## సమాజ శ్రేయస్సును కాంక్షించే సాహిత్యం చరిత్రలో నిలుస్తుంది

**– కొండేల మారుతి**

**మంథని – ప్రభాతవార్త**
సమాజ శ్రేయసు స్సను కాంక్షించే సాహిత్యం స్వర్ణ కిరీటంలా చరిత్రలో నిలచిపోతుందని మంత్రపురి సాహిత్య సౌదిష్టం వ్యవస్థాపక అద్యక్షుడు కొండేల మారుతి అన్నారు. ఉగాది సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన కవిసమ్మేళనంలో ఆయన మాట్లాడారు. సాహిత్యం అనేది పదికాలాల పాటు గుర్తుండేవిధంగా ఉంటుందని అది ఎప్పుడు విన్నా కొత్తగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా రచయితలు కవులు సమాజహితం, ప్రకృతి పరమైన పర్వదినాలు రూపేణ స్వీయరచనలను వినిపించారు. ఈ కార్యక్రమంలో కవులు రావికంటి మనోహర్, లోకే సతీదేవి, రామగుడు మారుతీరావు, మేడగోని రాజమౌళిగౌడ్, రాజశేఖం గౌడ్, విజయోస్తు మహిళా అద్యక్షురాలు కొండేల శ్యామల తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవులకు ఘనంగా సన్మానం చేశారు.

## వరిలో చీడపీడల సమస్యరక్షణ పై అవగాహన

**మల్యాల, ప్రభాత వార్త:**
మండలంలోని రాజారం గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద గురువారం రైతులకు చీడపీడల సస్యరక్షణ చర్యలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిణి ఎ. మంజుల, జడ్పిటిసి కొండపలకుల రాం మోహన్ రావు, నాయకులు ఎడిపల్లి అశోక్, బక్కశెట్టి శేఖర్, రైతు బంధు సమితి సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# కార్మికుల శ్రేయస్సు కోసం కలిసి పని చేద్దాం

## కంపెనీ అధికారులను కోరిన బయ్యపు మనోహర్ రెడ్డి

పాలకుర్తి, ప్రభాతవార్త.
కేశోరాం సిమెంట్ కర్మాగారం గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో రెండవ సారి విజయం సాధించిన బయ్యపు మనోహర్ రెడ్డి తన సహచరుడు, ప్రధాన కార్యదర్శిగా గెలిచిన దాడి మహేష్‌తో కలిసి గురువారం కంపెనీ అధికారులను కలిశారు. ప్రతి డిపార్ట్‌మెంట్‌కు వెళ్లి ఆయా శాఖలకు చెందిన ఉన్నతాధికారులందరినీ కలిశారు. ప్రధానంగా కంపెనీ ప్లాంట్ హెడ్ శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ హెచ్ఆర్ సంగం రెడ్డి గోవింద రావు, ప్యాకింగ్ ప్లాంట్‌కు చెందిన ఉన్నతాధికారి హనుమంత రావు, ఇతర అధికారులందరినీ కలిసి తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్మికుల శ్రేయస్సు కోసం కలిసి పని చేద్దామని, కార్మికుల హక్కుల విషయంలో సహకరించాలని ఆయన వారందరికీ విజ్ఞప్తి చేశారు. అనంతరం ప్లాంట్ హెడ్ శ్రీనివాస్ రెడ్డి, బయ్యపు మనోహర్ రెడ్డి, పర్వ వేని శ్రీనివాస్‌లను శాలువాలతో సత్కరించారు. అలాగే హెచ్ఆర్ విభాగంలో కూడా గోవింద రావు, ఐఆర్ మేనేజర్ వెంకటేశ్వర్లు కూడా నూతనంగా గెలిచిన మనోహర్



రెడ్డి, దాడి మహేష్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఉన్నతాధికారులు శేషన్ రావు, శ్రీశైలం, శ్రీధర్, రాజేందర్‌తోపాటు కార్మికులు సుద్దాల కుమారస్వామి, ఈదునూరి నారాయణ, పోతుల ప్రసాద్, పర్వవేని శ్రీనివాస్, పుప్పాల రమేష్, ఈద దశరథం, పుట్ట కొంరయ్య, గుంపుల శంకర్ తదితరులున్నారు.

# నేడు పాలకుర్తిలో ఎమ్మెల్యే ఆత్మీయ సమ్మేళనం

పాలకుర్తి, ప్రభాతవార్త.
రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాలకుర్తి మండలంలో శుక్రవారం పర్యటించనున్నారు. ఇందులో భాగంగా ఆయన బసంతనగర్ జీఎం గార్డెన్స్‌లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ క్రియాశీలక కార్యకర్తలు, ఇతర అనుబంధ సంఘాల నాయకులు పాల్గొననున్నారు. ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాలను వివరించనున్నారు. అంతేగాకుండా ఎన్నికలు సమీపిస్తున్న ఈ తరుణంలో నాయకులందరూ క్రియాశీలకంగా వ్యవహరించాలని, పార్టీ అభివృద్ధి కోసం అందరూ పని చేయాలని కోరనున్నారు. కెసిఆర్ నాయకత్వాన్ని మరోసారి బలపరచాలని కోరుకంటి ఈ సమావేశంలో దిశానిర్దేశం చేయనున్నారు. అభిప్రాయ బేధాలను పక్కన పెట్టి పార్టీ గెలుపు, పటిష్టత కోసం బీఆర్ఎస్ శ్రేణులు శ్రమించాలని ఆయన సూచించే అవకాశాలున్నాయి.

# రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సిబిఐచే దర్యాప్తు చేపట్టాలి

## బిఎస్‌పి అసెంబ్లి ఇన్‌ఛార్జి దాసరి ఉష

పెద్దపల్లి, ప్రభాతవార్త.
టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వానికి .చిత్తశుద్ధి ఉంటే సిబిఐచే దర్యాప్తు చేయించాలని బిఎస్‌పి పెద్దపల్లి అసెంబ్లీ ఇన్‌ఛార్జి దాసరి ఉష, జిల్లా అధ్యక్షులు గొట్టె రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీ ఘటనపై బిఎస్‌పి ఆధ్వర్యంలో వారు గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకులు చేసిన వారిని కాపాడే ప్రయత్నంలో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం సిట్ చే దర్యాప్తుకు ఆదేశించిందని అన్నారు. కెసిఆర్ కుటుంబ సభ్యులు 30లక్షల నిరుద్యోగులకు దీనిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చిత్తశుద్ధి ఉంటే సిబిఐచే దర్యాప్తు జరిపించాలని, నిరుద్యోగులకు బిఎస్‌పి అండగా పోరాటం చేస్తుందని అన ఆనరు. కార్యక్రమంలో నాయకులు మొలుగుమూరి చంద్రశేఖర్, కుమ్మరి సవిత, తోట వెంకటేష్, గద్దం శేషాద్రి, కాంపల్లి బాబు, బొంకూరి



దుర్గయ్య, జనగామ రవి కుమార్, నార్ల గోపాల్ యాదవ్, సాతూరి అనిల్, రామిల్ల శారద, కల్వల శోభ, ఈదునూరి రాజబాబు, కుమ్మరికుంట రవి కుమార్, బోయిన రంజిత్, పల్లె ప్రశాంత్, తోట మధు, నర్సయ్య తదితరులున్నారు.

# పద్మశాలి ప్రతిభావంతులకు సన్మానం

కమాన్‌పూర్, ప్రభాతవార్త.
ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పద్మశాలి ప్రతిభావంతులకు మండలంలోని రొంపికుంట పద్మశాలి భవనంలో పద్మ శాలి సేవా సంఘం కమాన్‌పూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. మండల అధ్యక్షులు కుందారపు బాపు నేత అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు వేముల రామ్మూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా కోల్ ఇండియా లెవల్‌లో బాడీ బిల్డింగ్ పోటీల్లో మెడల్స్ సాధించిన గుండు సత్యనారాయణ, టిఎస్ ట్రాన్స్ కో హెడ్ ఆఫీస్‌లో పని చేస్తూ ఉత్తమ ఉద్యోగిగా గుర్తింపు పొందిన రమేష్‌ను, కవిత్వం, రచనలతో పలు అవార్డులు అందుకున్న కూచన మల్లయ్యను, 9.8జిపిఎ సాధించి బాసర ఐఐటిలో సీటు సాధించిన చిటికెన అభిలాష్‌ను తదితరులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు కొలిపాక సత్తయ్య, గుండేటి రాజేష్, కొలిపాక సుజాత మల్లయ్య, అందె సదానందం, బూర్ల ధనుంజయ, తాటికొండ శంకర్,



మేరుగు వెంకటేశం, గద్దం శ్రీనివాస్, బంగారి గట్టయ్య, ఆడెపు రమేష్, కుందారపు శంకర్, కుందారపు శేఖర్, కొండి అనిల్ తదితరులున్నారు.

# అవార్డులు సాధించిన సర్పంచ్‌లకు సన్మానం

పాలకుర్తి, ప్రభాతవార్త.
జాతీయ పంచాయతీ అవార్డులలో భాగంగా ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎంపికైన సర్పంచ్‌లను పాలకుర్తి ప్రజావేదికలో శుక్రవారం సన్మానించనున్నారు. మండలానికి చెందిన పలు గ్రామ పంచాయతీలు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఎంపికయ్యాయి. పలు విభాగాల్లో మంచి ఫలితాలు సాధించడంతో ఉత్తమ పంచాయతీలుగా ఎంపికయ్యాయి. మొత్తం 9 విభాగాలకు గాను ఆరు విభాగాల్లో పలు పంచాయతీలు తమ ప్రతిభను కనబరిచాయి. ఇందులో భాగంగానే సర్పంచ్‌లు వద్ద శ్రమను గుర్తిస్తూ అవార్డుకు ఎంపికవ్వడం పట్ల ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేతుల మీదుగా అధికారులు ప్రజాప్రతినిధులకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నారు.

# విప్లవ యోధుడు భగత్‌సింగ్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



దేశ స్వాతంత్రం కోసం ప్రాణత్యాగం చేసిన విప్లవ యోధుడు భగత్‌సింగ్ అని పలువురు నాయకులు అన్నారు. జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో గురువారం కెవిపిఎస్, ఎస్ఎఫ్ఐ, సిఐటియు, డివైఎఫ్ఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు భగత్‌సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. భగత్ సింగ్ జీవితం దేశ ప్రజలకు, దేశ యువతకు ఆదర్శమని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎ.ముత్యం రావు, కల్లెపల్లి అశోక్, ఎస్.దిలీప్, ప్రశాంత్, కుమ్మరి నవీన్, చందు తదితరులున్నారు.

# జిల్లా స్థాయిలో ఉత్తమ సేవా విభాగంలో జూలపల్లి గ్రామ పంచాయతీ

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



జిల్లా స్థాయిలో నిర్వహించిన 9 విభాగాల్లో కమాన్‌పూర్ మండలంలోని జూలపల్లి గ్రామ పంచాయతీ బాలల స్నేహ పూర్వక పంచాయతీ, సరిపడా నీరు నిల్వ గల పంచాయతీ విభాగాల్లో నేషనల్ అవార్డుకు ఎంపికయ్యింది. ఈ నెల 25న జిల్లా కలెక్టరేట్‌లో రాష్ట్ర మంత్రి చేతుల మీదుగా ఈ అవార్డును గ్రామ సర్పంచ్ బొల్లపల్లి శంకర్ గౌడ్ అందుకోనున్నారు. కాగా అవార్డుకు ఎంపిక కావడం పట్ల ర్పంచ్ శంకర్ గౌడ్‌ను ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు శవ్వ శంకరయ్య, అబ్బిడి వినోద, పంచ ఆయతీ కార్యదర్శి వెంకట రమణ తదితరులున్నారు.

# రైతులకు పంట నష్టం ప్రకటనతో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాబిషేకం

గంగాధర ప్రభాతవార్త:
గత నాలుగు రోజుల క్రితం వడగళ్ల వానతో రైతులను అతలంకుతలం చేసిన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి క్షేత్రస్థాయిలో పర్యటన చేస్తూ వడగళ్ల వానకు దెబ్బతిన్న పంటలకు పదివేల రూపాయల నష్టపరిహారం ప్రకటించడంపై మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాబిషేకం చేశారు. ఈ కార్యక్రమంలోమండల పరిషత్ అధ్యక్షులు శ్రీరాం మధుకర్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నవీన్‌రావు, తూమ్ మల్లారెడ్డి, సాగి మహిపాల్‌రావు, వేముల అంజి తదితరులు పాల్గొన్నారు.

# జాన్సన్ గ్లోబల్ విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరుగా నిలవాలి..

## చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :

ఆటపాటల్లో.. మేటి చదువుల్లో.. సాటి ఎవ్వరూ లేరు అన్న విధంగా లక్ష్య సాధనతో పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతూ పది ఫలితాల్లో ప్రథమ శ్రేణిలో రాణించాలని, క్రమశిక్షణకు మారుపేరు జాన్సన్ గ్లోబల్ అనే విధంగా నిలవాలని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. గురువారం జాన్సన్ గ్లోబల్ హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ కులమతాలు లేనిది.. ఆస్తులు అంతస్థులు అడ్డు రానిది.. పేద ధనిక వర్గం అంటూ లేనిది.. మానవ జన్మను చైతన్యపరిచే భగవంతుడు ఇచ్చిన ఒకే ఒక ఆయుధం చదువు మాత్రమే అన్నారు. ఆస్తిపాస్తులు ఎన్ని ఉన్నా చదువనేది లేకపోతే జీవితం సున్నా అన్న విషయాన్ని విద్యార్థులు గుర్తించి గురువులు బోధించే విద్యను అభ్యసించి తల్లిదండ్రుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. జాన్సన్ గ్లోబల్ హైస్కూల్ మీ లక్ష్యానికి బాటలు వేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. జాన్సన్ గ్లోబల్ హైస్కూల్, ఎస్‌విజెసి విద్యాసంస్థల డైరెక్టర్ సింహాచలం హరికృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల బంగారు భవిష్యత్తులో తమను భాగస్వాముల్ని చేసినందుకు తల్లిదండ్రులతో పాటు విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ఉపాధ్యాయులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ భూమా గౌడ్, కృష్ణ



మాధవి గౌడ్, చొప్పదండి మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్, జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు వడ్లూరి గంగరాజు, ఎస్‌విజెసి కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ ఊట్కూరి మైపాల్ రెడ్డి, డైరెక్టర్లు సింహాచలం హరికృష్ణ, కాంతాల రాంరెడ్డి, వెంకట వరప్రసాద్, వంగల సంతోష్ రెడ్డి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ఉద్యాన పాలిటెక్నిక్ విద్యార్థులు సేవా స్ఫూర్తి

రామగిరి, మార్చి23, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటైన జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) మండలంలోని ఉద్యాన పాలిటెక్నిక్ విద్యార్థులు సేవా స్ఫూర్తిని వైస్ ప్రిన్స్‌పాల్ బచ్చా నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో కొనసాగుతుంది. వివరాల్లోకి వెళ్ళితే గురవారం మండలంలోని లోంకకేసారం గ్రామంలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ద్వారా మూడోరోజు సేవా స్ఫూర్తిని కొనసాగించారు. ఈక్రమంలో భాగంగా ముందుగా గ్రామంలోని ప్రజలు ఆరోగ్యా జాగ్రత్తలకు తీసుకోవాల్సిన వివిధ జాగ్రత్తలను, నిత్యం తీసుకోవాల్సిన ఆహార విషాయాల్లో జాగ్రత్తలను వివరించి ర్యాలీని నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ఆంగన్‌వాడీకేంద్రం ఆవరణలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు యు.శ్యామ్ పర్యవేక్షణలో ప్రజలకు తదితర ఆర్యోగ పరిక్షలును నిర్వహించే విధంగా ఏర్పాట్లను చేశారు. ఈకార్యక్రమంలో ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపక సిబ్బంది జి.చంద్రశేఖర్, డి.శృతి, రవీంరద్, రమేష్, గ్రామా ఉపసర్పంచ్ ఓదేలు, గ్రామంలోని ఏఎన్ఎం, ఆశ వర్కర్ల, శారద, స్వప్న, తదితర విద్యార్థులున్నారు




## సంపూర్ణ విజ్ఞానంకు పుస్తక పఠనం అవసరం

రామగిరి, మార్చి23, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరికి సంపూర్ణ విజ్ఞానంకు పుస్తక పఠనం అవసరం తప్పనిసరని కల్వచర్ల గ్రామా సర్పంచ్ గంట పద్మ గురువారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే మండలంలోని కల్వచర్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో (లైబరీ) రీడ్‌కార్నర్ గదిని ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడారు. ప్రతి ఒక్కరికి సంపూర్ణ విజ్ఞానంను కలుగాలనే ఉదేశ్యంతో కల్వచర్ల గ్రామంకు (లైబరీ) రీడ్‌కార్నర్ గదిని ప్రారంభంకు, అదే విధంగా అందులో వివిధ పుస్తకాల ఏర్పాటుకు డీఈఓ మాదవి కృషి ఆనందమన్నారు. ఈసదవకాశంను ప్రతి ఒక్కరు వినియోగించుకొని నైతిక విలువలను, అదే విధంగా సంపూర్ణ విజ్ఞానం పెపొందించుకోవాలన్నారు. ఈక్యాక్రమంలో ఉపసర్పంచ్ వేము కనుకయ్య, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మెన్ ఎం.మల్లేష్, పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాద్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులున్నారు. పలువురు విద్యార్థులు, యువకులున్నారు.



# ఇటుక బట్టీలలో పనిచేసే కూలీలను వేధిస్తే చర్యలు

మల్యాల, ప్రభాత వార్త:

ఇటుక బట్టీలలో పనిచేసే కూలీలను వేధిస్తే చర్యలు తప్పవని, అందుకు బాధ్యులైన సంబంధిత యజమానులపై చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు. గురువారం మల్యాల మండలం నూకపల్లిలోని ఓ ఇటుక బట్టి వద్ద వేధింపులకు గురవుతున్న ఒడిశాకు చెందిన కూలీలను వారి స్వస్థలాలకు పంపించారు. ఈ మేరకు కరీంనగర్ రీజనల్ సిఐడి, డిఎస్పి చెల్పూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇటుక బట్టీలో ఉంటున్న కార్మికులను వారి సమస్యలను తెలుసుకుని వారిని సురక్షితంగా ఇంటికి తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. బట్టిలో పనిచేస్తున్న ఒరిస్సా కూలీలు తమ యజమాని ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలంగాణ ఆడిషనల్ డిజిపి మహేష్ భగవత్ కు ట్విట్టర్ లో ఫిర్యాదు చేయగా స్పందించి ఆయన కరీంనగర్ సిఐడి అధికారులకు విచారణ కొరకు ఆదేశాలు జారీ చేయగా, ఈ మేరకు సిఐడి డిఎస్పి శ్రీనివాస్ తన సిబ్బందితో నూకపల్లికి చేరుకుని ఇటుక బట్టీ వద్ద విచారణ జరిపి 13 మంది కూలీలను గుర్తించి వారిని సురక్షితంగా వారి స్వగ్రామం చేరే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐ కృష్ణ, మహిళా ఏఎస్ఐ పద్మ, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కృష్ణ సాగర్, మల్యాల ఎస్ఐ చిరంజీవి పాల్గొన్నారు.



# కాంగ్రెస్ నేతల ముందస్తు అరెస్టు

వీణవంక, ప్రభాత వార్త:



సిఎం కేసీఆర్ కరీంనగర్ జిల్లా పర్యటన సందర్భంగా గురువారం వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ నిర్వాహక అధ్యక్షుడు హుస్సేన్, నేత గంగాడి రాజిరెడ్డి పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్వంతపూచీకత్తు పై విడుదల చేశారు.

## మహిళా పొదుపు సమితి వార్షిక మహాసభ

శంకరపట్నం, ప్రభాత వార్త:



మండల కేంద్రంలో గురువారం మహిళా పొదుపు సమితి ఆధ్వర్యంలో వార్షిక మహాసభ కేశవపట్నం శివారులోని మాధవ సాయి గార్డెన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా పొదుపు సమితి అధ్యక్షులు బక్కి సునీత మాట్లాడుతూ... ఈ వార్షిక ఆదాయ వ్యయ పట్టికను సంఘ సభ్యులకు వివరించారు. రక్షిత నిధుల వినియోగం, మిగులు ఆదాయ, వ్యయాలు పంపిణీ గురించి తెలిపారు. అనంతరం పలు కార్య ప్రణాళికల ఆమోదం, అధ్యక్ష, ఉపాధ్యక్షుల నియామకం, ఇతర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల మహిళా పొదుపు సంఘాల అధ్యక్షులు, వివోలు, సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ లో జరిగే విస్తృత స్థాయి కౌన్సిల్ సమావేశాన్ని జయపద్రం చేయండి

శంకరపట్నం, ప్రభాత వార్త:



కరీంనగర్ లో జరిగే విస్తృత స్థాయి కౌన్సిల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని గురువారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బోయిని అశోక్ వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఉపాధీ హామీ చట్టంలో పనిచేస్తున్న కూలీలకు 200 రోజులు రోజుకు 600 రూపాయల వేతనాన్ని చెల్లించాలని ఫీల్డ్ అసిస్టెంట్లు కు ఉద్యోగ భద్రత కల్పిస్తూ వారిని రెగ్యులర్ చేయాలని కోరారు. ఉపాధీ హామీ వ్యవసాయ కూలీలకు ఇండ్లు స్థలాలను, పెన్షన్లను, రేషన్ కార్డుల ప్రభుత్వం వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల మార్చి 26, 27 తేదిలలో నిర్వహించే సభను జయపద్రం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి పిట్టల సమ్మయ్య, ఏఐటియుసి నాయకులు కస్కం కుమార్, మేకల రవీందర్, కుమారస్వామి, రాయమల్లు, వెంకటేష్, శ్రీనివాస్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఎన్నికలు మరింత దూరం

- సమ్మర్ మినహాయించిన రాష్ట్ర హైకోర్టు ?
- జూన్ నుంచి మూడు నెలల లోగా ఎన్నికలు నిర్వహించాలన్నట్లు సమాచారం ?
- ఊపిరి పీల్చుకున్న యాజమాన్యం



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ సంస్థలో కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలు మరింత దూరం పెరిగింది. ఎన్నికల ప్రక్రియ ఒకవైపు ప్రారంభం అయిన తరుణంలో కొన్ని ప్రజాహిత సూచనలు పరిగణలోకి తీసుకొని జూన్ నెలలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభించి మూడు నెలలో ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర హైకోర్టు అభిప్రాయం వ్యక్త పరిచినట్లు విశ్వసనీయ సమాచారం. రాష్ట్ర న్యాయ స్థానంలో ఈ మేరకు గురువారం అభిపాయ పడ్డట్లు తెలుస్తోంది. 2017 అక్టోబ నెలలో జరిగిన ఎన్నికల కాలపరిమితి దాటి పోయిందని, వెంటనే ఎన్నికలు నిర్వహించాలని అయిదు జాతీయ కార్మిక సంఘాలు రెండు సంవత్స రాల కాలంగా డిమాండ్ చేస్తున్నాయి. ఆందోళనలు చేసి విసిగెత్తిన జాతీయ సంఘాలలో ఒకటి రెండు కార్మిక సంఘాలు రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించాయి. మూడు నెలలోపే ఎన్నికలు నిర్వహించాలని సింగరేణి యాజమాన్యాన్ని హైకోర్టు ఆదేశించింది. దరిమిలా ఎన్నికల ప్రక్రియ ప్రారంభించారు. ఈ ఎన్నికల నిర్వహణ కోసం కార్మిక శాఖ అధికారిని సైతం రిలర్నింగ్ అధికారిగా కేంద్ర కార్మిక శాఖ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. సదరు రిటర్నింగ్ అధికారి సింగరేణిఆలో రిజిస్ట్రేషన్ అయిన 33 కార్మిక సంఘాలను ఆహ్వానించి ఒక సమావేశం కూడా నిర్వహించారు. ఈ తరుణంలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అయిన ప్రాథమిక దశలోనే మరో మూడు నెలల కాలం గడువను కల్పించాలని హైకోర్టు ద్వారా కోరింది. వేసవి కాలంలో ప్రజలకు కరెంట్ అవసరం విపరీతంగా ఉంటుందని, ఇందు కు బొగ్గు డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉంటుందని, అందుకోసం కొంత సమయాన్ని ప్రజా అవసరాల దృష్టిలో ఉంచుకొని కొంత సమయం కేటాయించాలన్న అభ్యర్థనను దృష్టిలో ఉంచుకొని కోర్టు కూడా సమయాన్ని ఇప్పించారు. దీంతో యాజమాన్యం ఊపిరి పీల్చుకుంది. సింగరేణి కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలకు మరో రెండు, మూడు నెలల సమయం కలిగింది. ద ఈంతో గుర్తింపు కార్మిక సంఘంగా ఉన్న టిబిజికెఎస్ కూడా కాస్తా ఊపిరి తీసుకున్నట్లు అయింది. మళ్లీ సింగరేణి ఎన్నికల ప్రక్రియకు కొంత విరామం లభించింది.

# కార్పోరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు





**మొదటి పేజీ తరువాయి...**

గురువారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా రూ.52.67 లక్షలతో నిర్మించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, అనంతరం గ్రామాల్లో రూ.77 లక్షలతో గంగాదేవిపల్లి నుండి మెగుల్ల చెరువు వరకు బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మన ఊరు మన బడి కార్యక్రమం కార్పోరేట్ స్కూళ్లకు ధీటుగా నిలువనున్నదని అన్నారు. సిఎం కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కోరంగంపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తుందన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రాజెక్టుల నిర్మాణం, చెరువులు పునరుద్ధరణ, రైతుంబంధు, రైతుభీమా, పథకాలను తీసుకువచ్చిందన్నారు. గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాలు అమలుతో ఆదర్శంగా నిలిచిందన్నారు. అలాగే పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనతో పాటు నాణ్యమైన విద్యను అందించడానికే మన ఊరు మన బడి కార్యక్రమం ప్రారంభించినట్లు చెప్పారు. కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. కార్యక్రమం మొదటి దశలో 9123 పాఠశాలల్లో రూ.3497.62 కోట్లతో 12 రకాల మౌళిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో పాటు అదనపు కలెక్టర్ మంద మకరంద్, జెడ్పిటిసి గొస్కుల జలేంధర్, ఎంపిపి నక్క శంకరయ్య, చందోళి ప్యాక్స్ చైర్మన్ వెంకట మాధవరావు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చుక్క గంగారెడ్డి, గ్రామ సర్పంచ్ రాగం శంకరయ్య, ఎంపిటిసి సింగిరెడ్డిమధూకర్‌రెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ కనుకుంట్ల లింగారెడ్డి, ఉప సర్పంచ్ ఒడ్నాల అంజయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర తిరుపతిగౌడ్, గంగాదేవిపల్లి సర్పంచ్ బాలసాని సుజాతరాజు, ఉప సర్పంచ్ కాసాని చంద్రశేఖర్, వార్డు సభ్యులు, మాజీ ఎఎంసి చైర్మన్ ముస్కు లింగారెడ్డి, మాజీ ఎఎంసి వైస్ చైర్మన్ బోయపోతు గంగాధర్, జిల్లా గ్రంథాలయ సభ్యుడు మారంపెల్లి బాబు, ఎంఈవో జమునదేవి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శేషా చలపతి, రవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సర్పంచులు ఎంపిటిసిలు ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణ కోసం సిసి కెమెరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- శాంతి భద్రతల పరిక్షణ భాధ్యత పోలీసుపై ఉంది
- రామగుండం సీపీ రెమా రాజేశ్వరి



**మంథని - ప్రభాతవార్త:** నేరాల నియంత్రణ కోసం సిసి కెమెరాల ఏర్పాటు కోసం గ్రామీణ ప్రాంతాలనుండి పట్టణ ప్రాంతాల వరకు ప్రజల్లో ఎప్పటికప్పుడు అవగాహన కల్పించేవిధంగా పోలీసులు తమ విధి నిర్వాహణలో భాగంగా ఉంచుకోవాలని రామగుండం సీపీ రెమా రాజేశ్వరి అన్నారు. గురువారం మంథని పోలీసుస్టేషన్‌ను ఆమె ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీపీ పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అదే విధంగా పోలీసుస్టేషన్‌లో 5ఎస్ ఇంప్లిమెంటేషన్, ఫంక్షనల్ వర్టికల్స్, కోర్టుడ్యూటీ, రిసెప్షన్, బిసి పెట్రోల్ మొబైల్, టెక్‌టీమ్ ్ర నిర్వాహణ గురించి తెలుసుకున్నారు. అదేవిదంగా స్టేషన్‌లోని సిబ్బందితో మాట్లాడి వారి సమస ్యలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిధిలో ఎక్కువగా నమో దైయ్యే కేసుల వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్టాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకోసం పోలీసులు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని అతివేగంగా వెళ్లే వారికి కౌన్సిలింగ్ ఇచ్చేవిధంగా చర్యలు తీసుకో వాలన్నారు. పోలీసుస్టేషన్ల సరిహద్దు ప్రాంతాల ప్రజల సమస్యలను తెలుసుకోవాలన్నారు. పోలీసుస్టేషన్‌కు వచ్చి ఫిర్యాదులు చేసే వారి సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.



గత వర్షాకాలంలో బారీ వర్షాల మూలంగా జరిగిన నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో అట్టి విపత్తును ఎదుర్కొనటానికి పోలీసుశాఖ పక్షాన ప్రణాళికను తయారు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా సీపీ రెమా రాజేశ్వరి పోలీసు స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. సీపీ వెంట పెద్దపల్లి డిసిపి వైభవ్‌గైక్వాడ్, గోదావరిఖని ఏసిపి గిరిప్రసాద్, మంథని సిఐ సతీష్, ఎస్సైలు వెంకటేశ్వర్, రాము లుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## 9 కేటగిరిలలో జిల్లా స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎంపికైన 27 జిపిలకు ఈ నెల 25న ప్రశంసా పత్రాలు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** 9 కేటగిరిలలో జిల్లా స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎంపికైన 27 జిపిలకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ చేతుల మీదుగా సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఈ నెల 25న ప్రశంసా పత్రాలను ప్రదానం చేయడనున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయిలో మొత్తం తొమ్మిది కేటగిరిలలో పోటీలలో మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి ఎంపికైన వాటిలో అత్యుత్తమమైన మూడు పంచాయతీలు చొప్పన జిల్లాలో 27 గ్రామ పంచాయతీలను ఎంపిక చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- స్టేషన్‌కు వచ్చే వారి పట్ల మర్యాదగా ప్రవర్తించాలి
- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్





**చందుర్తి, ప్రభాతవార్త :** పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ అన్నారు. చందుర్తి పోలీస్ స్టేషన్‌ను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లో 5ఎస్ ఇంప్లిమెంటేషన్‌ను పరిశీలించి ఫైళ్ళను సక్రమ పద్ధతిలో ఉంచాలని, పోలీస్ స్టేషన్‌లో ఉన్న రికార్డులను, ఫంక్షనల్ వర్టికల్స్ పనితీరు పరిశీలించారు. సిబ్బంది యొక్క నామినల్ రూల్ పరిశీలించి, హెచ్‌ఆర్‌ఎంఎస్ తనిఖీ చేసి అలాట్ చేసిన డ్యూటీల ప్రకారం నామినల్ రోల్‌లో ఉండాలని తెలిపారు. సర్కిల్ పరిధిలో ఏ తరహా కేసులు ఎక్కువ నమోదవుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని కోరారు. ఆన్‌లైన్ విధానంపై అవగాహన ఉండాలని, ఆన్లైన్‌లో కేసుల వివరాలు నమోదు విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి పిటిషన్‌ను ఆన్లైన్‌లో నమోదు చేయాలని, బాధితుల నుండి వచ్చే ఫిర్యాదులు పెండింగ్‌లో ఉంచరాదని కోరారు. బ్లూ కోట్స్, పెట్రోకార్స్ నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని డయల్ 100 కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రతిరోజు విజిటబుల్ పోలీసింగ్‌లో భాగంగా వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్స్ టెస్టులు నిర్వహించి ప్రమాదాల నివారించడానికి కృషిచేయాలన్నారు. సైబర్ నేరాల నియంత్రణ గురించి గ్రామాలలో పట్టణాల్లో ప్రజలకు, ప్రజాప్రతినిధులకు యువకులకు గ్రామాల విపివోలు, పోలీసు అధికారులు, సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నేర నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలకు తెలియజేస్తూ సిసి కెమెరాల ఏర్పాటుకు కృషిచేయాలన్నారు. ఎస్పీ ఆకస్మిక తనిఖీతో పోలీసు సిబ్బంది అప్రమత్తమయ్యారు. ఈ కార్యక్రమంలో సిఐ కిరణ్ కుమార్, ఎస్ఐ రమేష్ పాల్గొన్నారు.